PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 68, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 28 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## ఇంధన కొరత ఏర్పడినందుకు చంద్రబాబు సిగ్గుపడాలి

● సమీక్షలు, సలహాలతో ఇంధన కొరత తీరదన్న షర్మిల



● రాష్ట్రంలో 70 శాతం బంకులు మూతపడ్డాయని వ్యాఖ్య

● కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యమని ఆరోపణ

## హైదరాబాద్ అభివృద్ధికి 'హెచ్-సిటీ' పేరిట ప్రభుత్వ కొత్త ప్రణాళిక

హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్.. రూ.7,042 కోట్లతో 'హెచ్-సిటీ'



మౌలిక వసతుల కోసం రూ.7,042 కోట్లకు పరిపాలనా అనుమతులు

కేబీఆర్ పార్కు వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1,090 కోట్లు

ముగింపు దశకు నల్గొండ ఎక్స్ రోడ్స్- ఐఎస్ సదన్ ఫ్లైఓవర్ పనులు

## బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి బెంగాల్ వస్తా

▸ దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి



▸ టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

ఢిల్లీ: మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని మిగతా..2లో




## విశాఖలో ఘనంగా ప్రారంభమైన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు

★ విశాఖలో అట్టహాసంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు.. ప్రముఖులతో వెలిగిపోయిన వేదిక

★ పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, గవర్నర్లు, ప్రజాప్రతినిధుల హాజరు

★ వేడుకల్లో పాల్గొన్న క్రికెట్ దిగ్గజం సచిన్, ఏయూ పూర్వ విద్యార్థి, సినీ దర్శకుడు త్రివిక్రమ్

అమరావతి: శత వసంతాల చారిత్రక ప్రస్థానానికి గుర్తుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాలు విశాఖపట్నంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేశానికి ఎందరో మేధావులను, రాజకీయ ప్రముఖులను, ఉన్నతాధికారులను అందించిన ఈ సరస్వతీ నిలయం వందేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికైంది. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంలో మిగతా..2లో



## ఆంధ్రా యూనివర్సిటీ దేశానికే తలమానికం

ఏయూ వందేళ్ల వేడుకలు... వేదికపై నుంచి చంద్రబాబుకు నారా లోకేశ్ విజ్ఞప్తి

ఏయూ పరిశోధనల కోసం రూ.250 కోట్లు కేటాయించాలని సీఎంను కోరిన లోకేశ్

అమరావతి: ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) పరిశోధనల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆంధ్రా యూనివర్సిటీ శత వసంతాల మిగతా..2లో

# స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మాణమే లక్ష్యం

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు నేడు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడి

★ ఆంధ్రా యూనివర్సిటీకి చంద్రబాబు బొనాంజా... వర్సిటీ వందేళ్ల వేడుకలో సీఎం ప్రసంగం

★ ఆంధ్రా యూనివర్సిటీకి రూ.500 కోట్ల నిధులను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

★ ప్రపంచ టాప్ 100, దేశంలో టాప్ 5 యూనివర్సిటీలలో ఏయూ ఒకటిగా నిలవాలని ఆకాంక్ష

★ పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మిస్తామని ప్రకటన




అమరావతి: ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలోని టాప్ 100, దేశంలోని టాప్ 5 విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నిలపాలన్నదే తన లక్ష్యమని, ఇందుకు తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.500 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా..2లో



## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం

● బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి కమిటీ మినహా అన్నీ కమిటీలు రద్దు

● పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక బాధ్యతలు

● త్వరలో అన్నీ స్థాయిల కమిటీలు నియమించాలి

● కాంగ్రెస్‌ది చిల్లర ప్రభుత్వం'

# బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదు

## చచ్చిన శవానికి ఎంత అలంకరణ చేసినా వేస్ట్ అన్న రేవంత్

➤ వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారు

➤ ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా ప్రజలు సహించారు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు.

➤ ఆయన చావును నేనెందుకు కోరుకుంటా. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది

➤ ఆయన మర మనిషో కాదో.. కుటుంబ సభ్యులకే తెలుసు



హైదరాబాద్ : కొత్త పార్టీని పక్కన పెట్టండి. ఉన్న పార్టీ ఉంటుందో.. ఊడుతుందో. బీఆర్ఎస్‌కు గతం ఉంది.. భవిష్యత్తు లేదు. కేసీఆర్ నా రాజకీయ ప్రత్యర్థి.. నాకు శత్రువు కాదు' మిగతా..2లో



## బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు.. ఒక విప్లవమన్న కేటీఆర్

● బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. 'ఎక్స్' వేదికగా కేటీఆర్, హరీశ్ రావు ట్వీట్

● నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని వ్యాఖ్య

● తెలంగాణ జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్న హరీశ్ రావు

హైదరాబాద్: బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని, ఇది ఒక విప్లవమని ఆ పార్టీ వర్కింగ్ మిగతా..2లో

# లోక్‌సభలో మా ఎంపీలే ఉంటే.. రణరంగం సృష్టించేవాళ్లు

## రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయింది

ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదు

“రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు

తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు

కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు



హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, మిగతా..2లో



## దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

ఢిల్లీ: మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు మిగతా..2లో

## ఏపీలో ఇంధన కొరతపై చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్

### రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష

క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం

ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన సోమవారం నాడు కూడా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా..2లో





## ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్

▸ కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం: కేటీఆర్

▸ పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగాన నిలపెట్టారని ఉద్ఘాటన

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని మిగతా..2లో

# పల్నాడు జిల్లాలో పెట్రోల్ డీజిల్ 'షాక్' లేదు

### బంకుల్లో డీజిల్ ఉన్న నో స్టాక్ బోర్డులు



నేటి శుభోదయ 27 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి :కలెక్టర్ ఆదేశాలతో అధికారుల తనిఖీలు... వాహనదారులకు ఊరట పల్నాడు జిల్లాలో పెట్రోల్ బంకుల్లోని డీజిల్, పెట్రోల్ స్టాక్ ఉన్న లేదు అంటూ నో స్టాక్ బోర్డులు ఆయా బంక్ యజమానులు ఏర్పాటు చేశారు.. దీంతో పెట్రోల్ డీజిల్ కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మీడియా ద్వారా ప్రచారం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేయగా స్టాక్ ఉన్నట్లు తెలిసింది. దీంతో అధికారులు దగ్గరుండి నో స్టాక్ బోర్డులు తీసివేసి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చేయడంతో వాహనదారులకు ఊరట లభించింది.. పెట్రోల్, డీజిల్ కృత్రిమంగా కొరత సృష్టించడమే గాని కొరత ఏమి లేదని అధికారులు తెలుపుతున్నారు... పల్నాడు ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు అధికార యంత్రాంగానికి డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడటంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.....

# కాన్సర్ బాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తీవ్ర క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న తంబాల్లి వీరకుమార్ కుటుంబ సభ్యులు తమ సమస్యను వివరించగా, వెంటనే స్పందించిన నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి రెడ్డి భరోసా ఇచ్చారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో థెరపీ చికిత్స కోసం అవసరమైన రూ 2,40,000 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) విలువైన సిజిహెచ్ ఎస్



అనుమతి పత్రాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. నంద్యాల లలో వారి సమస్యను విన్న వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆర్డర్స్ ఇష్యూ చేపించారు. సహాయం అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీరకుమార్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# భీమవరం తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు ఏబీఎన్ రాధాకృష్ణ పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన వైసీపీ శ్రేణులు "



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::;ఏబీఎన్ రాధాకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వారి భార్యల పట్ల చేసిన అసభ్యకర్వ వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రతి నియోజకవర్గ పోలీస్ స్టేషన్లో ఏప్రిల్ 9 తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది . ఆ ఫిర్యాదు పట్ల పోలీసులు తగిన చర్యలు తీసుకోనందున ఈరోజు భీమవరం ఎస్పీ ఆఫీసులో ఎస్పీ కి మరి ఒకసారి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు పిలుపు మేరకు తాడేపల్లిగూడెం నుండి వైసీపీ శ్రేణులు వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏడు నియోజకవర్గాలు ఇన్చార్జీలు పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరు ఉమాబాల తదితరులు ఎస్పీని కలిశారు ఈ కార్యక్రమంలో కౌరు శ్రీనివాస్ (ఎమ్మెల్సీ)పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డీ రఘురామ నాయుడు, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరియు పెట్రోలు,డీజిల్ కొరత వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం చాలా దుర్మార్గపు చర్య అని ప్రతి ఒక్కరు ఖండించారు.

# ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షునిగా మండేల శ్రీరామ్మూర్తి..!

### - నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక..




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్ల్యూజే) జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా మండేల శ్రీరామ్మూర్తి, కార్యదర్శిగా ఎస్ వి వి. సత్యప్రసాద్, కోశాధికారిగా కర్రి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోసూరి అప్పారావు, కర్రి శ్రీనివాసరెడ్డి, యెనుముల విశ్వనాధం, పి.గంగరాజు, టి.రాము, సహాయ కార్యదర్శిలుగా ఎంబివి.సారధి, ఉండమట్ల దుర్గాప్రసాద్, నవదుర్గారెడ్డి, మహిపాల పాండురాజు, అప్పన చంద్రగుప్త లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వీరితోపాటు.. ఎగ్జిక్యూటివ్‌కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ, పాపారావు, తమలంపూడి వెంకటరెడ్డి, చింతా వీరాఘవరెడ్డి, ఎన్.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, సిర్రా కృపారావు, కెవివి. సత్యనారాయణ, రమేష్‌రాజా లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ను.. రాష్ట్ర ప్రతినిధులు.. డి. సోమసుందరం, స్వాతిప్రసాద్, ఎన్నికల అధికారి దురాని, ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సారధి తదితరులు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టు సభ్యులంతా శుభాకాంక్షలు తెలిపారు.

# "ప్రజా సమస్యలను పి జి ఆర్ ఎస్ లో పరిష్కరించుకోండి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.పట్టణంలోని వివిధ వార్డుల నుండి హాజరైన ప్రజలు డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు, పారిశుధ్యం, ఆస్తి పన్ను, ఇంటి నిర్మాణ అనుమతులు తదితర సమస్యలపై కమిషనర్ కి అర్జీలు అందజేశారు. ప్రతి ఒక్కరి నుండి అర్జీలను స్వయంగా స్వీకరించిన కమిషనర్ వారితో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే స్పందించిన కమిషనర్ సంబంధిత శాఖల అధికారులను పిలిపించి అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించి, బాధితులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికిగ్రా+=వా వేదికను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సీతారాం,రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్, సానిటేషన్ సూపర్వైజర్ సోమేశ్వరరావు పురపాలక అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రజక చెరువులను రక్షించుకునేందుకు రాజీలేని పోరాటం..!

### - రాజానగరం టీడీపీ ఆఫీసులో రజక సోదరుల సమావేశం




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంకోరుకొండ మండలం శ్రీరంగపట్నంలోని రజక చెరువుల రక్షణే ధ్యేయంగా రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రజక సోదరుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగపట్నం రజక చెరువులపై రజక కులస్తులకు ఉన్న హక్కులను కాపాడాలని, ఆక్రమణల నుండి చెరువులను విముక్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. హక్కుల సాధనకై ఐక్య కార్యాచరణ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రజక వృత్తిదారుల జీవనోపాధికి మూలమైన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రజక సోదరులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే నాగకేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా రజక సమస్యలు పరిష్కారం కావడం లేదని, శ్రీరంగపట్నం చెరువుల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు మాతా



సీతారాముడు మాట్లాడుతూ.. కుల వృత్తి పరంగా సమాజంలో అందరికి సేవలందిస్తున్న మా రజకులకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, మాజీ జడ్పీటీసీ మల్ల అవతారం, రజక సంఘం నాయకులు మాతా సీతారాముడు, మాతా ప్రభు, తాటికొండ రాంబాబు, మాతా వీరబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా రజక సోదరులు కూటమి నాయకులను కోరారు.

# కపిలేశ్వరపురంలో మే ఒకటిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన

### --హెలిపాడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ బాలాజీ, ఎస్. పి. విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మే నెల 1 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయు నిమిత్తం జిల్లాకు వస్తున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజాలతో కలసి పామర్రు నియోజకవవర్గం పమిడిముక్కల మండలంలో పర్యటించారు.మండలంలోని కపిలేశ్వరపురం గ్రామ పొలాల్లో హెలిపాడు నిర్మాణం పనులు పరిశీలించారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి స్థల నిర్ధారణ చేశారు. పక్కన ఏర్పాటు చేసే క్యాడర్ సమావేశ ప్రదేశం నుండి హెలిపాడు వరకు రహదారికి ఇరువైపులా పకడ్బందీగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారి నుండి పొలం లోపలికి వచ్చేందుకు అప్రోచ్ రోడ్డు వేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ శాసనసభ్యులతో కలిసిపమిడిముక్కల గ్రామంలో ప్రజా వేదిక ఏర్పాట్లు పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేయాలన్నారు. తదుపరి వారు గ్రామంలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు.తదనంతరం వారు మండలంలోని వీరంకి లాకులులోని ఎన్టీఆర్ కాలనీలో పింఛను లబ్ధిదారులు చాగంటిపాటి సాయి ప్రసన్న, గుర్రం జగదీశ్వరి, కట్ట సుబ్బమ్మ తదితరులతో మాట్లాడారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పింఛను సక్రమంగా అందుతుండా అని విచారించారు. ఈ పర్యటనలో కలెక్టర్ ఎస్పీ శాసనసభ్యులు వెంట రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి , ఉయ్యూరు ఇన్చార్జ్ ఆర్డిఓ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, అగ్నిమాపక అధికారి ఏసురత్నం,సిపిడిసిఎల్ ఎస్.ఈ. రవీంద్ర బాబు, కార్మిక శాఖ డి సి ధనలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డ్వామా పిడి శివప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, భూగర్భ జల శాఖ ఏడి బిందు శ్రీ, ఆర్ అండ్ బి ఇంజనీర్ బలరాం, డి ఎల్ డి ఓ రాజేష్, డి ఎల్ పి ఓ సంపత్ కుమారి, ఎన్ఐసి అధికారి ఫణి కుమార్, గుడివాడ డి.ఎస్.పి. శ్రీనివాస్ తహసిల్దార్ నవీన్, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఆర్. ఆర్. ఆర్ కేంద్రానికి విశేష స్పందన

### -మునిసిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ గుడివాడ,



ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్,, రేస్, రేసైకిల్ ) కేంద్రానికి ప్రజలు, ఉద్యోగుల నుండి విశేష స్పందన లభిస్తోంది. కేంద్రం ప్రారంభమైన నాటి నుండి పునర్వినియోగానికి అనువైన వస్తువులను పెద్ద ఎత్తున అందజేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ స్వయంగా కేంద్రానికి 15 కిలోలకు పైగా ఉపయోగించగలిగే బట్టలు, పిల్లల బొమ్మలు, టెలివిజన్‌తో పాటు పలు ఎలక్ట్రికల్ పరికరాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు మరియు ఉద్యోగులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పాత బట్టలు, పుస్తకాలు, బొమ్మలు, గృహోపకరణాలు, ప్లాస్టిక్ వస్తువులు మరియు పునర్వినియోగానికి అనుకూలమైన ఇతర వస్తువులను ఆర్. ఆర్. ఆర్ కేంద్రానికి అందించాలని సూచించారు.వాడకంలో లేని ఉపయోగించదగిన వస్తువులను ఆర్.ఆర్. ఆర్ కేంద్రానికి అందించి, పునర్వినియోగం ద్వారా సమాజానికి మేలు చేయాలని కమిషనర్ గారు తెలిపారు.

# ఎన్. టి. ఆర్. స్టేడియం లో మే ఒకటి నుంచి 28 వరకు సమ్మర్ శిక్షణా తరగతులు



గుడివాడ, ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ ఆధ్వర్యములో ఎన్.టి.ఆర్. స్టేడియం నందు గుడివాడ మరియు పరిసర ప్రాంతములలోని 15 సంవత్సరములలోపు బాలబాలికలకు మే ఒకటో తేదీ నుంచి మే 28వ తేదీ వరకు సమ్మర్ కొచింగ్ క్యాంప్ - 2026 ఈ క్రింది క్రీడాంశములలో శిక్షణ ఇస్తామని అన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్బాల్,శాస్త్రీయ నాట్యం (బాలికలకు మాత్రమే),చెస్,క్రికెట్, కబడ్డీ, కరాటే, ఖో-ఖో, షటిల్, స్కేటింగ్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, వెస్టన్ డాన్స్, (బాలురకు మాత్రమే) యోగా, కర్రసాము ఈ వేసవి క్రీడా శిక్షణా తరగతులలో చేరిన బాలబాలికలకు ప్రతిరోజు ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 వరకు, శాస్త్రీయ నాట్యం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, అనుభవజ్ఞులైన కోచ్లచే శిక్షణ ఇవ్వబడును. శిక్షణానంతరం ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం డైట్ ఇవ్వబడును. శిక్షణ కాలం పూర్తయిన తరువాత సర్టిఫికెట్లు అందచేస్తారని తెలిపారు.ఈ వేసవి శిక్షణా తరగతులలో చేరగోరు బాలబాలికలు స్టేడియం ఆఫీసులో ఈనెల 27 నుంచి దరఖాస్తులు ఇస్తు న్నారని అన్నారు. పూర్తిచేసిన ధరఖాస్తు ఫారమునకు ఆధార్ జిరాక్స్ కాపి జతచేసి తల్లిదండ్రులచే సంతకం చేయించి ది.28వ తేదీ లోపు అందచేయా లన్నారు. శిక్షణా కాలం మే ఒకటవ తేదీ నుంచి మే 28వ తేదీ వరకు శిక్షణకు హాజరుకావాలన్నారు. శిక్షణాకాలంలో ఆదివారం శెలవన్నారు.. ఒక్కొక్క క్రీడాకారుడు ఒక్క ఆటకు మాత్రమే అర్హుడు. ఒక్క అప్లికేషన్ మాత్రమే పూర్తిచేసి ఇవ్వవలెను. అప్లికేషన్లు స్టేడియం ఆఫీసులో తీసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తునుఈనెల, 28 వ తేదీలోగా స్టేడియం కార్యాలయంలో అందుచేయాలన్నారు.

# ఈనెల 30న పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

### -నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటలకు పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కోల్గేట్-పల్మోలివ్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, 720కు పైగా వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఏప్రియల్ 30న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగావెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 99664 89796 , 88977 72488 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# పర్యావరణహిత విద్యుత్ వినియోగంపై దృష్టి పెట్టండి

### - గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### -రాజేంద్రనగర్లో 45కె.వి సోలార్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే.

### -సోలార్ యూనిట్ల ఏర్పాటుకు మరింత మంది ముందుకు రావాలి.




గుడివాడ ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పర్యావరణహితమైన విద్యుత్ వినియోగంపై అవగాహనతో ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.సోలార్ విద్యుత్ వినియోగంపై ముందుకు వచ్చే వారికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ మూడో లైన్ లోనీ గాయత్రి అపార్ట్మెంట్స్ పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన 45 కె.వి సోలార్ ప్యానల్స్ ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ప్రారంభించారు.అనంతరం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు వల్ల నివాసితులకు కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడలో ఇది మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న ఇతర అపార్ట్మెంట్ నివాసితులు కూడా ఇంత మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, విద్యుత్ ఆదా చేయాలనే విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైందని విమర్శించారు.రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.సంప్రదాయ విద్యుత్ స్థానంలో పర్యావరణహితమైన సోలార్ వినియోగం పెరగాలని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్యఘర్' పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రెండు కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలు అందిస్తోందని, గ్రిడ్ అనుసంధానం ద్వారా ప్రజలు ఆదాయం కూడా పొందే అవకాశం ఉందని ఆయన వివరించారు. మార్పులకు అనుగుణంగా



అడుగులు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.గుడివాడలో ఇప్పటివరకు 500 ఇల్లు పీఎం సూర్య ఘర్ లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఎమ్మెల్యే రాము, ఐక్యంగా ముందుకు వచ్చే వారికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జాతీయ బ్యాంకులు కేలం 50 పైసల వడ్డీతో రుణాలు ఇస్తున్నాయనీ పేర్కొన్న అపార్ట్మెంట్ నివాసితులు అంత భారీ స్థాయిలో సోలార్ ఎనర్జీ ఏర్పాటుకు మాపై ఎటువంటి అదనపు భారం పడలేదని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,విద్యుత్ శాఖ డి.ఇ.బాబి రాజు, ఏ. ఇ. లు బ్రహ్మానందరావు, ఉషా, అపార్ట్మెంట్ కమిటీ పెద్దలు దొండపాటి ప్రభాకర్ రావు, తిపురనేని కోటేశవరావు, ఉప్పాల ప్రతీత్ బాబు, వెంకట సుబ్బారావు, అన్నే మురళి,తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా క్షితిజ్ ఆదిత్య శర్మ బాధ్యతలు స్వీకారం..!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);అసిస్టెంట్ కలెక్టర్‌గా శ్రీ క్షితిజ్ ఆదిత్య శర్మ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాద పూర్వకంగా కలిసి విధులకు రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు జవాబుదారితనం, పారదర్శకతతో కూడిన విధానంలో సేవలు అందించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలు -- 2027ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా పరిపాలనలో సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మరియు ఇతర అధికారులు క్షితిజ్ ఆదిత్య శర్మకు అభినందనలు తెలిపారు. - అసిస్టెంట్ కలెక్టర్ -- క్షితిజ్ ఆదిత్య శర్మ వివరాలు - క్షితిజ్ ఆదిత్య శర్మ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జన్మించి పెరిగారు. ఆయన కుటుంబంలో నలుగురు సభ్యులు ఉండగా, తండ్రి రిటైర్డ్ అడ్వకేట్, తల్లి గృహిణి. పెద్ద అన్నయ్య కూడా న్యాయవాది వృత్తిలో ఉన్నారన్నారు.హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా నుంచి బి.ఏ.ఎల్.ఎల్.బి పట్టా పొందారు. 2024లో నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో 58వ ర్యాంకు సాధించారు. ఐఏఎస్‌లో చేరకముందు ముంబైలో సుమారు 2.5 సంవత్సరాలు కార్పొరేట్ లాయర్‌గా పనిచేశారు. అలాగే 2024 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఇన్‌కమ్ ట్యాక్స్)లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ (ట్రైనీ)గా కూడా సేవలందించారు.ముస్సూరీలోని లాల్ బహాదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (గ్రాదీూచీూూ)లో సుమారు 8 నెలలపాటు ఫౌండేషన్ కోర్స్ మరియు ఫేజ్-1 ప్రొఫెషనల్ ట్రైనింగ్ పూర్తి చేశారు.

# 'కంబాల' ఆధ్వర్యంలో సీతానగరం, కోరుకొండ దేవుడు కోనేరు వద్ద మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం, కోరుకొండ గ్రామాలలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మజ్జిగ, త్రాగునీటి చలివేద్రాలు ఏర్పాటు చేసారు. సీతానగరం ప్రధాన రహదారిలో, అలాగే కోరుకొండ నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలోని దేవుడు కోనేరు వద్ద ఏర్పాటు చేసిన, మజ్జిగ, త్రాగ నీటి చలివేద్రాలను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు సోమవారం ప్రారంభించి, వాహనదారులు, ప్రజలకు మజ్జిగ, త్రాగు నీటిని పంపిణీ చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడం, ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం, గోకవరం, కోరుకొండ, సీతానగరం ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు నాగరమేష్, వీరాంజలి, పెరుగు శ్రీనివాస్, సత్యం రామకృష్ణ, సలాది వాసు, మట్టా శ్రీను, సీహెచ్ వెంకటలక్ష్మి, కరోతి లక్ష్మి, యడ్లపల్లి శ్రీను, పలకం శెట్టి శ్రీను, నందూరి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు..

## పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునే గెలిపించుకోవాలి

**- రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్**



గన్నవరం, ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మన మందరం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ దేవోలెప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ కోరారు. సోమవారం గన్నవరం నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడు, బండారుగూడెం, రంగన్నగూడెం గ్రామాలలోని పోలింగ్ బూత్ లను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడుతూ మనమందరం పార్టీ కోసం పనిచేయాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు మన చంద్రబాబు పేద ,మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే అది సాధ్యం అన్నారు. మన యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు శుభ పరిణామం అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ, అన్న అని పిలిస్తే పలికే నాయకుడు మన నారా లోకేష్ ఆదేశాలతో మనమందరం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ . బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులు. దయాల రాజేశ్వరరావు, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## “దైవానుగ్రహంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే బొలిశెట్టి”



పెంటపాడు ఏప్రిల్ 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: :దైవానుగ్రహంతో నియోజకవర్గంలో అభివృద్ధి సాధిస్తామని, ప్రజలలో దైవభక్తి,హిందూధర్మ పరిరక్షణ పెంపొందించడానికి దేవాలయ నిర్వాహకులు కృషి చేయాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం పడమర విప్పరు గ్రామంలో శ్రీ ఆదికేశవ స్వామి దేవస్థానం లో సోమవారం కళ్యాణ మహోత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడికి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్య ఆధ్యాత్మిక కార్యక్రమమని, లోక కళ్యాణం కోసం దేవుడికి కల్యాణ నిర్వహించటం తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు. పడమరవిప్పర్రు ఆదికేశవ స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రజలంతా స్వామివారి కల్యాణ మహోత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పసల అచ్యుతం, ఘంటా సుబ్రమణ్యం, పసుపులేటి అమ్మిరాజు, పసల కొండ మైలవరపు రాజేంద్రప్రసాద్, రామ్ లక్ష్మణ్, మద్దాల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మీ భవిష్యత్ కు భరోసా సిఐ గోపాలకృష్ణ




చింతూరు డివిజన్ నేటి శుభోదయ: రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తే, అది మీ భవిషత్ కు, మీ మీ కుటుంబాలకు భరోసాగా ఉంటుందని, చింతూరు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సిహెచ్.గోపాలకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని చట్టి జంక్షన్ రోడ్డు వద్ద సిఐ గోపాలకృష్ణ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని చెప్పారు. రోడ్డు పై ప్రయాణికులను ఎక్కించే, ప్రతీ ఆటో, కార్, జీపు తదితర ప్రతీ వాహనానికి తప్పక పత్రాలు ఉండాలన్నారు. అలాగే ప్రతీ డ్రైవర్, ఓనర్ తమ తమ వాహనాలకు పత్రాలు కలిగి ఉన్నట్లే, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను పాటించి, సురక్షిత ప్రయాణాలకు పాటుపడాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసినా, తగిన పత్రాలు లేని వాహనాలు తిప్పినా కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో కావలసినంత పెట్రోల్, డిజిల్ అందుబాటులో ఉంది



మచిలీపట్నం, ఏప్రిల్ 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలో కావలసినంత డీజలు, పెట్రోలు, ఆయిలు అందుబాటులో ఉందని ఎవరూ కూడా అవి దొరకవనిభయపడవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు, శిక్షణలో ఉన్న కలెక్టర్ నమ్రత అగర్వాల్ తో కలసి జిల్లాలో డీజలు, పెట్రోలు స్థితిగతులపై పాత్రికేయుల సమావేశం నిర్వహించి గణాంకాలతో సహా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణంగా పెట్రోలు 2 నుంచి 2.5 లక్షలు లీటర్లు వచ్చేదన్నారు.. ఈరోజు సోమవారం ఒక్క రోజే కృష్ణా జిల్లాలో ఉదయం నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ అయితే 4,30,000 లీటర్లు వచ్చిందన్నారు. అంటే సగటున ప్రతిరోజు వచ్చే 2 నుంచి 2.5 లక్షల కన్నా దాదాపు 2 లక్షలు లీటర్లు ఎక్కువ పెట్రోల్ రావడం జరిగిందన్నారు. అదేవిధంగా డీజిల్ 3 నుంచి 3.5 లక్షలు లీటర్లు సగటున ప్రతిరోజు మన జిల్లాకు వచ్చేదన్నారు. డీజిల్ ఒక్క రోజే మనకు ఇప్పటికే 4,59,000 లీటర్లు వచ్చేసిందన్నారు. . ఇంకా ట్యాంకర్లు వస్తున్నాయన్నారు. డీజిల్ , పెట్రోల్ సరఫరా లేదనే ఒక ఆందోళనతో దయచేసి భయాందోళనతో కొనుగోలు చేయవద్దన్నారు. ఆ విధంగా భయాందోళనతో కొనుగోలు చేసినప్పుడే సమస్య ఇంకా పెద్దది చేసినట్టు అవుతుందన్నారు. ప్రతిరోజు కన్నా 2 లక్షల అదనపు లీటర్లు పెట్రోల్ వచ్చిందన్నారు. ఒక లక్ష లీటర్లు అదనపు డీజిల్ వచ్చిందన్నారు. . ఇంకా వస్తుందన్నారు. ప్రస్తుతం రాత్రి 6:30. అవుతోందని వాస్తవంగా ఇంకా ట్యాంకర్లు దారిలో వస్తున్నాయన్నారు.కొన్ని లోడింగ్ జరుగుతూ ఉందనీ, కృష్ణా జిల్లా ప్రజలందరికీ కూడా దయచేసి భయాందోళనతో ఎక్కువ డీజలు కొనుగోలు చేయవద్దన్నారు. జిల్లాలో కావలసినంత డీజిలు ఆయిల్ అందుబాటులో ఉందన్నారు. రేపు ఎల్లుండి ఒక వారం తర్వాత డీజలు ఉండదేమో అనే భయం అవసరం లేదన్నారు.ఇటువంటి సమయంలో ఎంత హేతుబద్ధంగా వ్యవహరిస్తామో అంతగా మనం ఇతర ప్రజలకు ప్రభుత్వానికి సహాయం అందించిన వారమవుతామన్నారు.

## సీతమ్మధార బాపనమ్మ గుడి వద్ద ‘కలసి బొమ్మలు వేద్దాం’ కార్యక్రమం విజయవంతం..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); సీతమ్మధార బాపనమ్మ గుడి వద్ద ‘కలసి బొమ్మలు వేద్దాం’ అనే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రంపచోడవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. సూర్యోదయ ఆర్ట్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ‘కలసి బొమ్మలు వేద్దాం’ అనే కార్యక్రమం రంపచోడవరం మండలం సీతమ్మధార గుడి వద్ద ఈ కార్యక్రమాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ ప్రారంభించగా, బాపనమ్మ గుడి ఆలయ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఈవో అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి 30 మంది చిత్రకారులు పాల్గొని లైవ్ లొకేషన్ పెయింటింగ్ నిర్వహించారు. తదనంతరం నిర్వహించిన సభలో చిత్రకారులను సాలువాతో సత్కరించి మెమెంటో అందజేసారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కడింపల్లి రాజుని టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రాజుని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాకోబ్ రాజు, రవి, బాలు, మోహన్, మంగాదేవి, రాజేష్ మరియు స్థానికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం సంస్థ వారు చిత్రకారులు అందరికీ సహఫంక్తి భోజనాలు ఏర్పాట్లు చేశారు.



## తవణంపల్లి నూతన ఎస్సైగా రమేష్ బాబు బాధ్యతలు స్వీకరణ



చిత్తూరు , ఏప్రిల్ 27,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా తవణంపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు.తోలుత కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ దర్శనం అనంతరం ఎస్సై రమేష్ బాబు పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. స్థానికులు కొత్త ఎస్సైకి స్వాగతం పలుకుతూ, ప్రాంతంలో భద్రత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## “అన్నవరం సత్యదేవునికి ఘనంగా ఇంద్రకీలాద్రి నుండి పట్టువస్త్రాల సమర్పణ”




విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- అన్నవరం రత్నగిరిపై కొలువైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాలను పురస్కరించుకుని, విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధి నుండి పట్టువస్త్రాలను సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా సమర్పించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ, ఇంద్రకీలాద్రి దేవస్థానం తరపున అధికార బృందం రత్నగిరి క్షేత్రానికి చేరుకుంది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ దంపతులు, ఆలయ అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు పట్టువస్త్రాలతో అన్నవరం చేరుకోగా, రత్నగిరి దేవస్థాన అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ శ్రీ కనకదుర్గ అమ్మవారి తరపున పట్టువస్త్రాలను, పూజా సామాగ్రిని స్వామి వారికి భక్తిశ్రద్ధలతో అందజేశారు.శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనం అనంతరం, అన్నవరం దేవస్థాన ఈవో శ్రీ చక్రధరరావు ఆధ్వర్యంలో వేద పండితులు విజయవాడ బృందానికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఇరు దేవస్థానాల అధికారులు ఆధ్యాత్మిక విశేషాలను పంచుకున్నారు.ఈ విశేష కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ అవ్వారు శ్రీనివాసరావు, శ్రీ పి. రాఘవరాజు, దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీ ఆర్. శ్రీనివాసశాస్త్రి, దేవస్థాన సిబ్బంది శ్రీ ఎమ్. జయప్రకాష్ (జెపి), శ్రీ కె. లీలాకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.అన్నవరం సత్యదేవుని కళ్యాణోత్సవ వేళ ఇంద్రకీలాద్రి అమ్మవారి పట్టువస్త్రాల సమర్పణ రెండు ప్రముఖ పుణ్యక్షేత్రాల మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 27 వ తేదీ నుండి సమ్మర్ క్యాంపు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆలోచనల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థులకు విద్యామిత్ర వాలంటరీల సహాయంతో ఏప్రిల్ 27 వ తేదీ నుండి సమ్మర్ క్యాంపు నిర్వహించడం ప్రారంభమైశీది. కోరుకొండ మండలం నందు 41 ప్రభుత్వ పాఠశాలలలో ప్రారంభించడశీ జరిగిందని మండల విద్యాశాఖ అధికారి టి. కుశలవ దొర తెలియజేసారు. వేసవిలో బాలబాలికలు గత డిసెంబర్ 8 నుండి ఈ సంవత్సరం మార్చి 31 వరకు నేర్చుకున్న జి ఎఫ్ ఎల్ కొనసాగింపు మరియు విద్యార్థులు విద్యా ప్రమాణ స్థాయిని పెంచుకుంటకు ఉపయోగపడుతుందనే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు కోరుకొండ మండల విద్యాశాఖ అధికారి టి కుశలవ దొర తెలియజేశారు.



## పెట్రోల్, డీజిల్ సమస్యలను అధిగమించేలా చర్యలు: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- పెట్రోల్, డిజిల్ సమస్యలను అధిగమించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. అతి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తారని ఎవరూ ఆందోళన చెందవద్దని చెప్పారు. సోమవారం ఉదయం తూర్పులోని 14వ డివిజన్ దర్శిపేటలో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను, స్థానికులను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం డివిజన్ లోని నిరుపేద కార్యకర్త చేజర్ల శ్రీనివాసరావుకు రూ.20,000 విలువ చేసే ప్లాట్‌ఫారమ్ రిక్షా బండిని, మరో కార్యకర్త కెల్లా రమణమ్మకు రూ.15,000 విలువ చేసే తోపుడు బండిని గద్దె తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. అనంతరం ఎన్.ఎస్.ఎం. స్కూలు ఎదురుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీలో గద్దె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ ఇరాన్, అమెరికా, ఇజ్రాయేల్ మధ్య జరుగుతున్న యుద్ధంతో మన దేశానికి ఏ విధమైన సంబంధం లేకపోయినా గ్యాస్, డీజిల్, పెట్రోల్ కోసం అవస్థలు పడుతున్నామని చెప్పారు. మన దేశం ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటూ పొరుగు దేశాలన్నింటితో సఖ్యతతో ఉంటున్నామన్నారు. విజయవాడ నగరంలో మొదటి సారిగా ఆయిల్ బంకుల దగ్గర పెట్రోల్, డీజిల్ కోసం వాహనాలు బారులు తీరాయని, ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి నిన్నంతా అధికారులతో సమీక్షలు నిర్వహించారని, ఈ రోజు కూడా ఈ అంశంపైనే సమీక్ష చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని చెప్పారు. పొరుగు దేశాధినేతలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతున్నారని, సాధ్యమైనంత త్వరగా యుద్ధం ఆగిపోయేలా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. పెట్రోలు, డిజిల్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కూడా తమ అవసరం మేరకే పెట్రోల్, డీజిల్‌ను తీసుకోవాలని, నిల్వ పెట్టుకోవాడానికి ప్రాధాన్యం ఇవ్వరాదని, అతి త్వరలోనే ఈ సమస్యను తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిష్కరిస్తుందని గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కర్ణ రమేష్, పొతంశెట్టి నాగేశ్వరరావు, నర్రా కిషోర్, వీరంకి డాంగేకుమారి, గరికపాటి బద్రి, రాధారపు యల్లబాబు, నూతి శ్రీను, యార్లగడ్డ సందీప్, చింతా రమాదేవి, రేపాలకు ప్రసాద్, వెంకట్రావ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్సీ అశోక్ బాబు



విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో కార్యకర్తలతో వాస్తవ పరిస్థితులపై ప్రభుత్వ పథకాల అమలుపై సుదీర్ఘంగా ఎంపీ కేశినేని చిన్ని చర్చించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ టిడిపిలో కార్యకర్తల అసలైన అధినేతలని కేడర్ లీడర్ అనే తేడా లేకుండా అందరూ సమానంగా ప్రాధాన్యత పొందే పార్టీ ఒక్క టిడిపి అని గుర్తు చేశారు ప్రతి కార్యకర్తని నాయకుడిగా తీర్చిదిద్దడమే పార్టీ లక్ష్యమని కేడర్ సైతం అవకాశాలను అందిపుచ్చుకోవడం తెలుసుకోవాలని కోరారు ప్రజలకు మంచి చేస్తే వారు నిరంతరం గుర్తుంచుకుంటారని సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తు చేశారు.ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దే అవకాశం టిడిపి కల్పిస్తుందని సామాన్య కార్యకర్తగా వచ్చి నేడు పార్టీలో అత్యున్నతమైన పదవులలో ఉన్న వారు ఎందరో ఉన్నారని తెలియజేశారు. పార్టీని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేడర్కు ఐనా అందుబాటులో ఉండాలని సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకువెళ్లాలని ఎంపీ చిన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## గోమాతకు గౌరవం -- రాష్ట్రమాత హోదా కోసం మహా ర్యాలీ

**గోమాతకు రాష్ట్ర మాత హోదా కోసం కృషి కొనసాగింపు: ఎమ్మెల్యే బొండా ఉమా**




విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని 36వ డివిజన్ పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గోమాత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బందర్ రోడ్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం నిర్వహించిన మహా ర్యాలీలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.ఈ ర్యాలీలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గోమాతకు గౌరవం ఇవ్వాలని, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ హిందువులందరికీ ఎంతో పవిత్రమైన రోజు. గోమాతను మనం సొంత తల్లితో సమానంగా భావించడం మన భారతీయ సంస్కృతికి ప్రతీక. మన పురాణాలు, వేదాలు, ఆచారాలు అన్నీ గోమాత ప్రాముఖ్యతను అత్యంత గౌరవంగా వివరించాయి.దేశవ్యాప్తంగా అనేక సంస్థలు గోపూజలు, గోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గోమాత సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నాయి అని, మన ప్రాంతంలో కూడా సేవా సంస్థలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయం అని.స్థానిక ఎమ్మెల్యే గా నేను కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వామి కావడం గర్వకారణం. దేవాలయాల వద్ద గోశాలలు ఏర్పాటు చేయడం, గోమాతకు ఆహారం, వైద్యం అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది, కొన్ని సంస్థలు స్వచ్ఛందంగా భూములు కేటాయిస్తూ ముందుకు రావడం సంతోషకరం. ప్రభుత్వం తరపున కూడా అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని,గోమాతను తల్లిగా భావించడం మన సంస్కృతి, మన బాధ్యత. ఇలాంటి పవిత్రమైన విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అందరూ కలసి గోమాత సంరక్షణకు కట్టుబడి పని చేయాలి.గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, తగిన నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే గోమాతల సంరక్షణ, వైద్య చికిత్స, గోశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానాలు తీసుకురావాలి. ఎమ్మెల్యేగా నా వంతు కృషి చేస్తూ, అవసరమైతే ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి గోమాత రక్షణకు కట్టుబడి ఉంటాను అని ఉమా అన్నారు...

## ఖాబ్రస్థాన్ లో 20 లక్షలతో ఆధునిక ఐమాక్స్ లైటింగ్, రాత్రి వేళల్లో పూర్తి వెలుతురు, నాణ్యతలో రాజీ లేదు

**: ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- ఏలూరు రోడ్డు అరండల్ పేట ఖాబ్రస్థాన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు,20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా అమర్చుతున్న ఐమాక్స్ లైట్లను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఈ కబరస్థాన్ నందు రాత్రిపూట పవిత్రమైన స్థలంలో పూజలు నిర్వహించు సమయంలో పురుగులు, విషపూరిత కీటకాలు తిరుగుతూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని తనకు తెలియజేసిన వెంటనే, ప్రజల అవసరాలే మా ప్రభుత్వానికి ప్రాణాధారం అని, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రాథమిక సదుపాయాలు బలోపేతం కావాలని, అదే లక్ష్యంతో ఈ ఖాబ్రస్థాన్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.ఖాబ్రస్థాన్‌ను శుభ్రంగా, సురక్షితంగా, గౌరవప్రదంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఆధునిక ఐమాక్స్ లైటింగ్ వల్ల రాత్రి వేళల్లో కూడా పూర్తిస్థాయి వెలుతురు అందుబాటులోకి వస్తుందని, ప్రజలకు భద్రతతో కూడిన వాతావరణం కలుగుతుందని తెలిపారు.20 లక్షల వ్యయంతో అమలు చేస్తున్న ఈ లైటింగ్ ప్రాజెక్ట్ కేవలం వెలుతురు కోసమే కాకుండా భద్రతను పెంపొందించే కీలకమైన చర్య అని, నగరంలో ప్రతి ప్రాంతానికీ సమాన అభివృద్ధి అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.“నాడు సమస్యలు -- నేడు పరిష్కారాలు” అనే ధ్యేయంతో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి పని పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.స్థానిక మైనారిటీ ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, వారి సహకారంతో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరూ కలిసి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్దామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ముస్లిం మైనారిటీ మత పెద్దలు, కబరస్తాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలను అందించాలి

**వివంసి కమిషనర్ ధ్యానచంద్ర**




విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చే ప్రజలకు ఉన్న సమస్యలకు నాణ్యమైన పరిష్కారాల అందించాలని విజయవాడకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్రా అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారం సోమవారం ప్రధాన కార్యాలయంలో గల గమామిడి కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తెచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారాల అందించాలని, ఈవారం తెచ్చిన సమస్యలకు శనివారం కల్లా పరిష్కారం అందించేటట్టు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 23 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 10, ప్రజారోగ్యం 3 ఇంజనీరింగ్ 3, రెవెన్యూ విభాగం 5, యూసీడి 1, మ్యాపింగ్ 1 .ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి.చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)చంద్రశేఖర్, ఆర్ ఎఫ్ ఓ మల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, ప్రభాకర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రతకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్




విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పరిశుభ్రతకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు అన్నారు. సోమవారం ఉదయం ఏలూరు రోడ్ రామవరప్పాడు నుండి పాత బస్టాండ్ వరకు శానిటేషన్ డ్రైవ్ ని నిర్వహించారు ప్రజారోగ్యం సిబ్బంది. 160 ప్రజారోగ్యం సిబ్బందితో ఈ డ్రైవ్ ని నిర్వహించారు.ఈ శానిటేషన్ డ్రైవ్ లో రామవరప్పాడు రింగ్ వద్ద నుండి పాత బస్టాండ్ వరకు ఏలూరు రోడ్డు మొత్తం ఎక్కడ పారిశుధ్య నిర్వహణలోపం లేకుండా రోడ్లను ఓడవటం, డివైడర్ల వద్ద మట్టి లేకుండా చూసుకోవటం, సైడ్ కాలువల్లో పూడికలును తొలగించటం, తొలగించిన వ్యర్థాలను బాబ్కాట్లతో తీసేయటం, ప్రధాన రహదారులలో స్లీపింగ్ మెషిన్ ఉపయోగించడం ద్వారా ఈ శానిటేషన్ డ్రైవ్ ని నిర్వహించారు. శనివారం బందర్ రోడ్డు, సోమవారం రామరుప్పాడు నుంచి పాత బస్టాండ్ వరకు, మంగళవారం బి ఆర్ టి ఎస్ రోడ్డు, బుధవారం రామవరప్పాడు ఇన్నోటల్ హోటల్ నుంచి గుణదల వరకు ఉన్న బ్రిడ్జ్ ఇరువైపులా శానిటేషన్ నిర్వహిస్తున్నట్లు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ తెలిపారు. ముఖ్యంగా ఈ శానిటేషన్ డ్రైవ్ లో 160 మంది శానిటేషన్ వర్కర్లని ఉపయోగించి, డివైడర్ క్లీనింగ్, స్వీపింగ్, బస్ స్టాప్ క్లీనింగ్, ట్రై బీన్స్ క్లీన్ చేసి వాటికి స్టిక్కర్స్ అంటించడం, డ్రైన్ క్లీనింగ్ లు చేస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఎనిమిది బాప్ కాట్లు, ఎనిమిది ట్రాక్టర్స్, జెట్ మిషన్స్ మూడు, స్వీపింగ్ మిషన్స్ రెండు ఉపయోగిస్తున్నారని, ఈ వర్క్స్ ని పర్యవేక్షించడానికి మెడికల్ హెల్త్ ఆఫీసర్లు అన్నపూర్ణ , గోపాల్ నాయక్, ముగ్గురు శానిటరీ సూపర్వైజర్లు సోమరాజు, రమేష్, సలీం, తొమ్మిది మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు ఈ డ్రైవ్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుకి ఘన నివాళులు



విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద రాజా వాసి రెడ్డి వెంకటాద్రి నాయుడుకి ఘన నివాళు లర్పించారు కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలను మాలలు అర్పించి సిబ్బందితో నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, అమరావతి ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన గొప్ప పరిపాలకుడు, దాతృత్వ గుణం కలిగిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి తరానికి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రజాసేవలో నిబద్ధతతో పని చేయాల్సిన అవసరాన్ని రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చూపించిన మార్గం ద్వారా గ్రహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఏ రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కే. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, సూపర్డెంట్ ఇంజనీర్ (వర్క్స్) వి. చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి.హరీష్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెజిటబుల్స్, ఫ్రూట్స్ సలాడ్స్ తీసుకోండి ఆరోగ్యకరంగా జీవించండి

**మానవత విజయవాడ శాఖ**



విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- మానవత విజయవాడ శాఖ వారు గవర్నర్ పేటలోని సీనియర్ సిటిజన్స్ వారి కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సెంట్రల్ కమిటీ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న వంట గ్యాస్ కొరత వలన కూరగాయలతో వంటలు చేసే బదులు వెజిటబుల్ సలాడ్స్, ఫ్రూట్ సలాడ్స్, జ్యూస్ లు తీసుకోవటం వలన వంట గ్యాస్ ఆదాతో పాటు ఆరోగ్యకరంగా జీవించటానికి దోహదపడుతుందని అన్నారు. ఈ నెలలో జరిగిన సేవా కార్యక్రమాల గురించి ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివరావు నివేదికను సమర్పించారు. కొత్త సభ్యత్వల నమోదు గురించి చర్చించారు. మానవత విజయవాడ శాఖ అధ్యక్షులు పగిడిపల్లి రాము మాట్లాడుతూ తమ సంస్థ తరపున కులమతాలకు అతీతంగా నిరుపేదలందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, అలాగే పేద విద్యార్థుల చదువు కోసం, వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, ప్రమాదవశాతు ఇల్లు కూలిపోయిన, కాలిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులను అందజేస్తున్నామని అన్నారు. అలాగే 10వ తరగతిలో గవర్నమెంట్ స్కూల్స్ లో ఉత్తీర్ణత సాధించుకున్న ముగ్గురు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విద్యార్థులకు తమ సంస్థ తరపున ఆర్థిక సహాయాన్ని, మొమెంటోలను బహూకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరి బాబూరావు, రంగం వెంటక దుర్గా ప్రసాద్, సుంకర సుభాష్ చంద్రబోస్, మొవ్వ శైలజ, జోన్ డైరెక్టర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ రోహిత్, జోన్ వైస్ ప్రెసిడెంట్ చక్కా రాజేష్, జీజ× విజయవాడ సుప్రీమ్ ప్రెసిడెంట్ విష్ణు రాజు, విజయవాడ కృష్ణవేణి ప్రెసిడెంట్, కదం ధాత్రి, మానవత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా కూచిపూడి నృత్య ప్రదర్శన




విజయవాడ, ఏప్రిల్ 27 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో "ధర్మపథం" సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం రాయలసీమ ప్రాంతం, అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కూచిపూడి కళా బృందం దేవస్థాన కళావేదికపై అద్భుతమైన నృత్య ప్రదర్శనను ఇచ్చారు.ప్రసిద్ధ నృత్యాచార్యులు ఆర్. వి. ప్రవీణ్ కుమార్ రాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కూచిపూడి కళాకారులు ప్రసిద్ధ ఆధ్యాత్మిక కీర్తనలకు తమ అద్భుతమైన నృత్య అభినయంతో ప్రాణం పోశారు. భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ సాగిన ఈ ప్రదర్శనలో కళాకారుల హావభావాలు, ముద్రలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ నృత్య వేడుక ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రాయలసీమ కళాకారుల ప్రతిభను వీక్షించిన భక్తులు మరియు దేవస్థాన అధికారులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.చివరగా, ప్రదర్శన ఇచ్చిన కళాకారులను,నృత్యాచార్య ప్రవీణ్ కుమార్ రాజును దేవస్థానం తరపున ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

## ఇంధన బంక్ పరిశీలన




పులిచెర్ల, ఏప్రిల్ 27,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండల పరిధిలోని కల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్ని పెట్రోల్ బంకులను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవస్థను సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన సూచనలు ఆయన అందించారు. ఇంధన పంపిణీ ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆయన పెట్రోల్ బంక్ ఆపరేటర్లకు సూచించారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సులభంగా ఇంధన సరఫరా జరిగేలా అధికారులతో సమన్వయంగా పనిచేయాలని కూడా ఆయన ఆదేశించారు.

## సర్పంచ్ పై దాడి ప్రజాస్వామ్యానికే మచ్చ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ**

**తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ**

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాణిక్యామ్మగూడ గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ మాట్లాడుతూ.....చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ బందెయ్యపై విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి తదితర నిందితులపై పోలీసులు కఠినమైన చర్యలు వెంటనే తీసుకోవాలి.కులం తక్కువ వాడని వివక్ష చూపుతూ గ్రామంలో ఈదమ్మ జాతర జరపకుండా మార్గమధ్యలోనే కుట్ర పూరితంగా అడ్డుకొని మారణాయుధాలతో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి అతని అనుచరులు తెగబడి దాడి చేయడం అవివేకమని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికల్లో తనకంటే తక్కువ కులం వాడు గెలిచాడని కక్షపెంచుకొని ఇలా విచక్షణ రహితంగా దాడులు జరపడం అవమానియా ఘటనగా పేర్కొంటూ.. కుల వివక్ష కోసం పాకులాడుతున్న మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకొని, వారిని తక్షణమే జైలుకు పంపాలని తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యామ్మగూడ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ డిమాండ్ చేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్టీ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం పట్టణ కార్యదర్శి నర్సింలు పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు ...తదుపరి కంది లోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా. శ్రీహరి, వేణుగోపాల స్వామి, మల్ల గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు, చక్రపాణి, విఠల్, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మైనార్టీ టౌన్ అధ్యక్షులు అంజద్, అజీమ్, మాజీ కౌన్సిలర్లు విఠల్ రెడ్డి, విష్ణువర్ధన్, నర్సింలు, బత్తుల శ్రీనివాస్, లాడే బాలు, యువ నాయకులు శ్రవణ్ రెడ్డి, వజిత్, చింటూ, అఖిల్,మాజీ సర్పంచ్‌లు మాణిక్ ప్రభు, రుక్మొదిన్, శంకర్ గౌడ్, నరసింహ గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌతం, దిలీప్, నరసింహ రాజు, అనిల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన

**సర్పంచ్ దేవేందర్ నాయక్**

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 27:):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బై తండా మునావత్ సువాలి ఇంటి గృహప్రవేశం ఓపెన్ చేయడం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో కార్యక్రమాలను ప్రారంభించి మార్చి 6 నుండి 99 రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంచి పథకాలతో గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు లేని ఊరు ఉండవద్దు సీఎం సందేశం ఈయడం జరిగింది ప్రతి ఒక్క గ్రామంలో మెరుగైన పథకాలు చేకూర్చమని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ పథకాలన్నీ మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం 500 గ్యాస్ సిలిండర్ 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఆరోగ్యశ్రీ రేషన్ కార్డ్ సన్న బియ్యం ఇంద్రమ్మ ఇల్లు మహిళా సాధారికారిత వంటి పథకాలు అర్హులందరికీ చేరేలాగా చూసుకుంటామని మరియు ఆధార్ సెంటర్ ఓపెన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉప సర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఏం రవి ఎం మోహన్ ఎం శ్రీనివాస్ ఎం ధర్మ ఎం దేవా ఎం రమేష్ గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## మహేశ్వరం ఏఎంసి డైరెక్టర్ కూతురి వివాహానికి మరియు మైనార్టీ చైర్మన్ తమ్ముడి వివాహానికి పలువురు నాయకులకు ఆహ్వానం

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గ కేంద్రానికి చెందిన మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి కూతురి వివాహానికి మరియు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ తమ్ముడి వివాహానికి కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నీ మరియు మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి నీ మరియు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురిత పారిజాత నరసింహారెడ్డి నీ ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయ కర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ తదితరులు ఆహ్వానించడం జరిగింది

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై భరోసా, ఎ.హెచ్.టి.యు, షీ-టీమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు.

**బాలల సంక్షేమం, యువత అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయండి.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..**

నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా బాలల సంక్షేమం, యువత అభివృద్ధి కోసం భరోసా, ఎ.హెచ్.టి.యు, షీ-టీమ్ బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భరోసా, ఎ.హెచ్.టి.యు, షీ-టీమ్ బృందాలను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల రక్షణ మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఎ.హెచ్.టి.యు ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, షీ-టీమ్ ఎస్ఐ పూలభాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మలూర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో...అధ్యక్షులు కటికల శ్రీహరి ముదిరాజ్.మాజీ సర్పంచు ఎం .యాదమ్మ మాజీ ఎంపీటీసీ జి .నర్సింహా యాదవ్. మాజీ. ఉప సర్పంచులు. గంట వెంకట్ రెడ్డి దర్శన్ గౌడ్ గోవర్దన్ చారీ వార్డ్ సభ్యులు ఏ . కరుణాకర్ టీ . సవిత సీనియర్. నాయకులు.బి . జంగయ్య జి శేఖర్ రాజమౌని రాజు రాజమౌని శ్రీనువాస్ బి శ్రీనివాస్ గౌడ్ పి .శేఖర్ రెడ్డి .జి వెంకటేష్. పి . రంగారెడ్డి.వి సుభాష్. ఏ సురేష్.బి . గణేష్ ఎస్ రాజు, ఎం .రాజు, బి .రమేష్, ఎం జంగయ్య,ఎం .రవి ఏ .శ్రీనివాస్ ఆర్.కొండల్ ఏ .శ్రీకాంత్ వి .యోగి ఆర్.దుర్గ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## జర్నలిస్ట్ సూర్యనారాయణ కు బ్యాగ్, మెమెంటో బహూకరణ

**- సేవలకు గుర్తింపు గా అవార్డు ప్రదానం**

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఇల్లందు లో తన పాత్రికేయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఎన్నో సంవత్సరాలపాటు వివిధ పత్రికల్లో జర్నలిస్ట్ గా ప్రజల ఆదరణ పొందిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ కు సోమవారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో బ్యాగ్, మెమెంటో, ప్రశంసాపత్రమును అందజేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ జర్నలిస్ట్ సూర్యనారాయణ ఎంతో అంకితభావంతో పనిచేసి సమాజానికి సేవలందించారని కొనియాడారు. పాత్రికేయ వృత్తిలో అసాధారణ ప్రతిభకు, నిరాడంబరతకు మారుపేరుగా ఉంటూ వృత్తి యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించిన సూర్యనారాయణ అభినందనీయుడని అన్నారు. 1986లో విజయవాడలో ఇండియన్ ఎక్స్ప్రెస్ కరెస్పాండెంట్ గా అప్పటి భారత రాష్ట్రపతి జ్ఞానిజైల్ సింగ్ పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుల భవన నిర్మాణ ప్రారంభ కార్యక్రమాన్ని కవర్ చేశారని, కేవలం 27 సంవత్సరాల వయసులోనే ఆయనకు ఈ అరుదైన అవకాశం లభించటం ప్రశంసనీయమని అన్నారు. స్థానికసంస్థలు రాజకీయరహితంగా ఉండాలని అప్పటి భారత రాష్ట్రపతి జ్ఞని జైల్ సింగ్ చేసిన ప్రసంగం భారతదేశంలోని ఇండియన్ ఎక్స్ ప్రెస్ లోని 18 ఎడిషన్స్ లోనూ పతాక శీర్షికలో ప్రచురితమైందని గుర్తు చేశారు.అప్పట్లో విజయవాడలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో నాటి భారత రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ ఏర్పాటు చేసిన 'ప్రెస్ గెట్ టుగెదర్ 'లో కూడా సూర్యనారాయణ పాల్గొన్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషిచేసిన సూర్యనారాయణ పాత్రికేయ రంగంలో ఒక ప్రతిభారత్నమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత, సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి సన్మానించిన విద్యాసంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందులో వివిధ రంగాలలో సమాజానికి విశేషంగా సేవలందించిన విశిష్ట వ్యక్తులను గుర్తించి వారిని అభినందించాలనే సత్సంకల్పంతో పయనిస్తున్న విజ్ఞాన్ విద్యాసంస్థకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## 41 వ డివిజన్ లో బిఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 41 డివిజన్ లోని చెరువు బజార్ నందు ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ జెండాని డివిజన్ కార్పోరేటర్ కర్నాటి కృష్ణ ఆవిష్కరించారు. డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొనగా కార్పోరేటర్ మాట్లాడుతూ మన బిఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కష్టపడాలి అని, కేసిఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసేవరకు అహర్నిశలు కష్టపడాలి అని,మన పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యం లో ముందుకు వెళ్ళాలని పార్టీ కార్యకర్తలు ఉత్తేజ పరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు యడ్లపల్లి నవీన్,ముదిగొండ రమేష్,వేలాద్రి,అప్పారావు, బోనగిరి ఉపేందర్, వెంకన్న,కోటేశ్వర్ రావు, రాంబాబు,రాజేష్,సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్.

ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 36 వ డివిజన్ లో జెండా ఆవిష్కరణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక గాంధీ చౌక్ 36వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ జండాను ఎగురవేశారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజుఅని అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా, నేడు తెలంగాణ ప్రగతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది అని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా జెండా ఆవిష్కరణ అనంతరం సుమారు రెండు వందల మంది ప్రజలకు పులిహోర, దద్దోజనం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 36వ బి.ఆర్.ఎస్ డివిజన్ సెక్రెటరీ పిల్లుట్ల కృష్ణ, నాయకులు సట్టు గోపిక, సర్తు మ...

## 48 డివిజన్లో ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఆవిష్కరణ చేసిన కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసే లక్ష్యంతో ఆవిర్భవించిన బిఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేసి తెలంగాణ గీతాన్ని ఆలపించి కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ అభిమానులకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ స్వీట్స్ పంచారు. ఈ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ తోట మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని, ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర లక్ష్యంతో 2001 ఏప్రిల్ 27వ తారీఖున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బిఆర్ ఎస్ పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్ర లక్షణ సాధనగా అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. వారి పోరాట ఫలితమే ఈనాటి మన తెలంగాణ రాష్ట్రమని తమ పోరాటంతో భారత చిత్రపటంలో 29వ రాష్ట్రంగా నాంది పలికిన మహనీయులు కేసీఆర్ అని, అటువంటి నాయకులు స్థాపించిన ఈ పార్టీ 26 వసంతాలు పూర్తి చేసుకోవటం తెలంగాణ బిడ్డగా ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ రోజు అని కొనియాడారు.ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, తోట రమేష్ , టీం కిషన్ నాయక్,బాబా, వేల్పుల శ్రీనివాస్, రెడ్డి, చింటూ, బాబీ,ప్రభాకర్, రియాజ్, రవీందర్, వీరందర్, నిరంజన్, శ్రీను, గురు స్వామి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి

**- జనగణన తో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి**

**-- జనగణ కార్యక్రమం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: సోమవారం ఖమ్మంలో ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో స్వీయ జనగణన కార్యక్రమంలో వెబ్ సైట్ ద్వారా ఆయన తన వివరాలను నమోదు చేసుకున్నాను. రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఈ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 ప్రక్రియలో భాగంగా, ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## బిడ్డకు జన్మనిచ్చి.. ఇప్పుడు అత్యాచారం అనడమేంటి



న్యూఢిల్లీ : మేజర్లు అయిన వ్యక్తులు పెళ్లి కాకుండా స్వచ్ఛందంగా సహజీవనం చేసి, బిడ్డను కని, విడిపోయిన తరువాత అత్యాచారం, దోపిడీ అని ఆరోపించడం సరికాదంటూ .... సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివాహం చేసుకోకుండా కలిసి ఉండటం వల్ల కలిగే నష్టాలను కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి, అత్యాచారానికి పాల్పడి, ఆ పై మోసం చేశాడని ఓ మహిళ ఒక వ్యక్తిపై పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ కేసు సహజీవన బంధానికి సంబంధించినది. వివాహం కాకుండానే ఆ మహిళ ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోంది. ఇందంతా ఏంటి..? సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారింది..? కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. పెళ్లి ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవి" అని న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ .... "నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయసు 18. అప్పుడు ఆమె ఒక వితంతువు. అతడికి కూడా అప్పటికే పెళ్లి అయింది. ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు ఆమెతో సంబంధాన్ని కొనసాగించాడు. ఇతర మహిళలను ఇలాగే మోసగించాడు" అని వాదనలను వినిపించారు. "ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులుగా కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించింది" అని న్యాయమూర్తి ఈ సందర్భంగా ప్రశ్నించారు. అలాగే ఆ మహిళ పరిస్థితిపై సానుభూతి వ్యక్తం చేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని సూచించారు. "వివాహేతర సంబంధాలు ఉండొచ్చు. కానీ అలాంటి బంధాల వల్ల జన్మించిన పిల్లలు వివాహేతర సంతానం కాదు. పెళ్లి జరిగి ఉంటే .. చట్టపరంగా ఆమె పరిస్థితి మెరుగ్గా ఉండేది" అని అన్నారు. ఇరువర్గాలు ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

## యుద్ధంపై పుతిన్‌తో చర్చలు జరపనున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి



టెహ్రాన్ : ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం రష్యాలో పర్యటించనున్నారు. నేడు అరాఘ్చి, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లిరువురూ తీవ్రమవుతున్న యుద్ధంపై చర్చలు జరపున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన కాల్పుల విరమణ, అనంతరం ఇరాన్ నౌకలపై విధించిన దిగ్భంధనం, అసలు ప్రస్తుతం గల్ఫ్‌లో జరుగుతున్న సంఘర్షణలు.. ప్రస్తుత పరిస్థితులపై రష్యా అధికారులతో అరాఘ్చి సంప్రదింపులు జరిపేందుకు ప్రణాళిక వేసినట్లు మాస్కోలో ఇరాన్ రాయబారి కజెమ్ జలాలీ పేర్కొన్నారు. రష్యా -- ఇరాన్‌లు ద్వైపాక్షిక సంబంధాలలోనూ, అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఏకాభిప్రాయంతో ఉన్నాయి. దీంతో పలు కీలక అంశాలపై ఇరు దేశాల అగ్రనేతలు, ఉన్నతాధికారులు చర్చలు జరపున్నారని జలాలీ వెల్లడించారు.

## లెబనాన్-ఇజ్రాయెల్ ప్రత్యక్ష చర్చలను తిరస్కరించిన హిజ్బుల్లా నాయకుడు



బీరూట్ : లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు కొనసాగించింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్ మూడు వారాలు కాల్పుల విరమణ పాటిస్తుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడికి పాల్పడింది. ఈ నేపథ్యంలో లెబనాన్ ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చలకు సన్నద్ధమవుతోంది. ఈ చర్చలపై హెజ్బుల్లా నాయకుడు సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయిల్‌తో లెబనాన్ ప్రత్యక్ష చర్చలు చేస్తే.. అవి లెబనాన్‌నే అస్థిరపరుస్తాయని సోమవారం హెజ్బుల్లా నాయకుడు నజీమ్ ఖాసిమ్ హెచ్చరించారు. ఇజ్రాయిల్‌తో లెబనాన్ జరిపే చర్చలను ఆయన తిరస్కరించారు. లెబనాన్ అధికార పక్షం చర్చల పేరిట ఘోర పాపానికి పాల్పడుతుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. 'మేము ఇజ్రాయెల్‌తో ప్రత్యక్ష చర్చలను ఖచ్చితంగా తిరస్కరిస్తున్నాము. అధికారంలో ఉన్నవారు తమ చర్యల వల్ల లెబనాన్‌కు గానీ, తమకు గానీ ప్రయోజనం చేకూరదని తెలుసుకోవాలి' అని ఖాసిమ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లెబనాన్‌ను అస్థిరత సుడిగుండంలోకి నెడుతున్న తమ ఘోర పాపం నుండి వెనక్కి తగ్గాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చల వల్ల లెబనాన్‌కు ఫలితాలు లేనట్లే ఉన్నాయి. ఈ చర్చలతో మాకెలాంటి సంబంధం లేదు. లెబనాన్, ఆ దేశ దాని ప్రజల కోసం మేము మా రక్షణాత్మక ప్రతిఘటనను కొనసాగిస్తాము అని నజీమ్ ఖాసిమ్ ప్రకటనలో పేర్కొన్నారు. శత్రువు ఎంత బెదిరించినా మేము వెనకడుగు వేయము. తలవంచము, ఓటమిని అంగీకరించము అని ఆయన ఇజ్రాయిల్ చర్యలపై ధీటుగా స్పందించారు.

## 90 లక్షల ఓట్లను తొలగించినందుకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారు



కోల్‌కతా : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ క్రేజీవాల్ మద్దతుగా నిలిచారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియ ద్వారా తమ ఓట్లను తొలగించిన 90 లక్షల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో బిజెపిపై ప్రతీకారం తీర్చుకుంటారు అని ఆయన అన్నారు. సోమవారం ఆయన కలకత్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'ఈ ఎన్నికల సందర్భంగా మమతా బెనర్జీకి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. బిజెపి నియంతృత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు పోరాడుతున్న తీరుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. గత రెండు రోజులుగా రాష్ట్రంలో నేను చూసిన వాతావరణాన్ని బట్టి, రాష్ట్రంలో 90 లక్షల ఓట్ల కోతకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారని అనిపిస్తోంది' అని అన్నారు.

# కల్లోల మార్కెట్లకు క్రమశిక్షణే జవాబు

**మార్కెట్లలో ఆటుపోట్లు సహజం.. సిప్‌లు ఆపొద్దు**

**మార్కెట్లు పడుతున్నపుడు నష్టాలతో బయటపడొద్దు**

**దీర్ఘకాలం దృష్టితో సిప్‌లు కొనసాగిస్తేనే భవిష్యత్తు లాభాలు**

**ఇలాంటి కరెక్షన్లు ఇంతకుముందూ వచ్చాయి... ఇకపైనా వస్తాయి**

**కానీ ఇన్వెస్ట్‌మెంట్లు కొనసాగించినవారికి లాభాలనేవి ఖచ్చితం**

**డైవర్సిఫికేషన్... అసెట్ అలొకేషన్‌పై దృష్టిపెట్టండి**

**ఈక్విటీలతో పాటు డెట్, బంగారం కూడా తప్పనిసరి**

ఒక్క ట్వీట్‌తో మార్కెట్లు ఒకటిరెండు శాతం పడిపోవటం... అలాగే పెరిగిపోవటం జరుగుతోంది. అసలు మార్కెట్ల డైరెక్షన్ ఎటో ఎవరికీ అర్థం కావటం లేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సాగిస్తున్న యుద్ధం ఎలా ముగుస్తుందో, ఎప్పటికి ముగుస్తుందో ఇప్పటికైతే క్లారిటీ లేదు. చమురు ధరలు బీభత్సంగా పెరుగుతున్నాయి. రూపాయి దారుణంగా పడిపోయింది. చాలామంది ఇన్వెస్టర్లు ఇప్పటికే నష్టపోయారు. ఈ తరహా ఊగిసలాటలో సొమ్ము చేసుకోవాలనుకుంటే చిన్న ఇన్వెస్టర్లకది సాధ్యం కాదు. మరేం చెయ్యాలి? దీన్నుంచి పోర్టుఫోలియోను కాపాడుకోవటమెలా?

మ్యూచ్‌వల్ ఫండ్ల ద్వారా కావచ్చు... నేరుగా కావచ్చు. మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్న వారు గుర్తుంచుకోవాల్సిందొక్కటే. ఊగిసలాటలు, కల్లోలాలు మార్కెట్‌కు సహజం. అసాధారణమేమీ కాదు. మనం ఆలోచించాల్సిందేంటంటే మార్కెట్లు ఇంకా ఎంత పడతాయనేది కాదు. దానికి మనమెలా స్పందించాలనేదే.

### మార్కెట్లు శాశ్వతం... హెచ్చుతగ్గులు తాత్కాలికం

మార్కెట్ కరెక్షన్లు నాటకీయంగా ఉంటాయి. ఇక కోలుకోవేమో అనేంత భయం పుట్టిస్తాయి. పోర్టుఫోలియో విలువ పడిపోతుంది. వార్తలన్నీ నిరాశాజనకంగానే ఉంటాయి. ఇదిగో... ఇలాంటి దశలోనే చాలామంది ఇన్వెస్టర్లు తమ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లను (సిప్) తాత్కాలికంగానో, శాశ్వతంగానో నిలిపేస్తుంటారు. కాకుంటే ఇది చాలా ఖరీదైన పొరపాటు. ఎందుకంటే తెలివైన ఇన్వెస్టరుకు ఇవన్నీ తాత్కాలికమని, సంపద సృష్టి అనేది దీర్ఘకాలికమని స్పష్టమైన అవగాహన ఉంటుంది. ఎందుకంటే మార్కెట్లు పతనమైనపుడే సిప్ బలంగా మారుతుంది.

### అదే మొత్తానికి ఎక్కువ యూనిట్లు వస్తాయి. దీనివల్ల సగటు ఖరీదు ధర తగ్గుతుంది.

మార్కెట్లు రికవరీ అవుతున్నపుడు పెరుగుదల వేగంగా ఉంటుంది.



ఈ రుపీ కాస్ట్ యావరేజింగ్ అనేదే దీర్ఘకాలిక సంపద సృష్టికి ఇంజిన్‌లా పనిచేస్తుంది.

### అసలైన మంత్రం... అసెట్ అలొకేషన్

డైవర్సిఫైడ్ పోర్టుఫోలియో ఉంటే రిస్కు పూర్తిగా పోకున్నా తగ్గుతుంది. ఎందుకంటే ఈ అసెట్లు రకరకాలుగా పనిచేస్తాయి. ఈక్విటీ వృద్ధికి తోడయితే డెట్ ఫండ్లు స్థిరత్వాన్ని ఇస్తాయి. బంగారం అనేది ఈ రెండింటికీ హెడ్జ్‌గా పనిచేస్తుంది. దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు ఈ డైవర్సిఫికేషన్ అనేది ఆప్షనల్ కాదు. తప్పనిసరి.

### లైఫ్‌సైకిల్ ఫండ్స్‌లో క్రమశిక్షణే 'పెట్టుబడి'

లైఫ్‌సైకిల్ ఫండ్స్... ఇవి ఏం చేస్తాయనేది వీటి పేరులోనే ఉంది. ఇవి మన జీవితానికి తగ్గట్టుగా ఇన్వెస్ట్‌మెంట్ చేస్తాయి. అంటే.. తొలినాళ్లలో ఈక్విటీల్లో ఎక్కువ మొత్తాన్ని పెడతాయి. మెల్లగా తగ్గించుకుంటూ వెళతాయి. లక్ష్యానికి చేరువయ్యే కొద్దీ... డెట్‌లో మొత్తాన్ని పెంచుకుంటూ వెళతాయి. ఉదాహరణకు...

లక్ష్యంలోని తొలి 20--30 ఏళ్లలో ఈక్విటీల్లో ఎక్కువ ఇన్వెస్ట్ చేస్తాయి.

తరువాతి 5--10 ఏళ్లు బ్యాలెన్స్‌డ్‌గా ముందుకెళతాయి.

మెచ్యూరిటీకి దగ్గరయ్యేటపుడు డెట్‌పై ఫోకస్ పెంచుతాయి.

ఇలా ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ల సమయంలో భావోద్వేగాలకు తావుండదు.

అలాగని ఇవేమీ రిస్క?కలేకుండా ఉండవు. లైఫ్‌సైకిల్ ఫండ్స్‌లో ఫండ్ మేనేజర్ అలొకేషన్ నిర్ణయాలను ఇన్వెస్టర్లు గమనిస్తూ ఉండాలి. ఖర్చుల నిష్పత్తిని, పన్ను ప్రభావాన్ని, మెచ్యూరిటీకి దగ్గర పడుతున్నపుడు పోర్టుఫోలియో తీరును నిశితంగా పరిశీలించాలి. ఎందుకంటే ఒకేరకమైన స్ట్రక్చర్ ఉన్నా... ఫండ్ మేనేజర్ల కారణంగా ఫండ్ల పనితీరు మాత్రం వేరుగా ఉండొచ్చు.

### సిప్ నిలిపేయటమే అసలు తప్పు

అన్నిటికన్నా సంపద సృష్టికి అడ్డంపడేది మార్కెట్ల పతనం కాదు. ఇన్వెస్టర్ల వైఖరే. ఎందుకంటే భయం తారస్థాయికి వెళ్లినపుడు...

ఇన్వెస్టర్లు సిప్‌ను నిలిపేస్తారు.

### ఈక్విటీ ఫండ్ల నుంచి పూర్తిగా వైదొలుగుతారు.

క్లారిటీ కోసం దీర్ఘకాలం వేచిచూస్తారు. కాకపోతే... ఈ క్లారిటీ వచ్చేసరికి మార్కెట్లు పెరిగిపోయి ఉంటాయి. సింపుల్‌గా చెప్పాలంటే సాధారణ ఇన్వెస్టర్లెపుడూ తక్కువ ఖరీదులో అమ్మేసి బాగా పెరిగాక కొంటుంటారు. తెలివైన ఇన్వెస్టర్లు మాత్రం దీనికి వ్యతిరేకంగా చేస్తారు. అదే తేడా.

### మార్కెట్ టైమింగ్ ముఖ్యమేనా?

చాలామంది ఇన్వెస్టర్లు మార్కెట్లలో ఎంట్రీ, ఎగ్జిట్ల కోసం సరైన సమయం కోసం చూస్తుంటారు. నిజానికి నిపుణులకు కూడా ఇవి సరిగ్గా తెలుసుకోవటం సాధ్యం కాదు. అందుకే ఇన్వెస్ట్‌మెంట్లను కొనసాగిస్తూ ఉండటం... క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేస్తూ పోవటం... మన అసెట్ అలొకేషన్‌కు కట్టుబడి ఉండటం తప్పనిసరి. నిపుణులు చెప్పేదేంటంటే మార్కెట్లలో సమయం కోసం ఎదురుచూడటం కన్నా... ఎక్కువ సమయం ఉండటమే లాభాన్నిస్తుందని.

### ఇన్వెస్టర్లు ఇప్పుడేం చెయ్యాలి?

ఇప్పుడు పరిస్థితులేమీ అంత స్థిరంగా లేవు. క్రమశిక్షణతోనే దీనికి చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. అందుకని చేయాల్సిందేంటంటే...

సిప్‌లను ఆపేయకుండా నిరంతరం కొనసాగించండి.

పోర్టుఫోలియో విలువను చూడకుండా... అసెట్ అలొకేషన్‌ను సమీక్షించుకోండి.

భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకోవద్దు. ఎందుకంటే భయం, ఆశ సంపద సృష్టికి శత్రువులుగా మారతాయి.

లక్ష్యాలకు తగ్గట్టుగా ఇన్వెస్ట్‌మెంట్లు కొనసాగించండి. షార్ట్‌టర్మ్ ట్రెండ్‌ను బట్టి కాకుండా దీర్ఘకాల పనితీరు ఆధారంగా ఫండ్లను ఎంచుకోండి.

మీకు క్రమశిక్షణ లేదని మీరు భావిస్తే లైఫ్‌సైకిల్ ఫండ్స్‌ను ఎంచుకోండి. వాటిలో ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ ఉంటుంది... భావోద్వేగాల పరమైన తప్పులు జరగవు.

# ఫలితాలు, ఫెడ్‌పైనే ఫోకస్

**పశ్చిమాసియా పరిస్థితులు కీలకం**

**విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ఎఫెక్ట్**

**చమురు ధరలు, రూపాయికీ ప్రాధాన్యం**

**ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులే**

**దేశీ మార్కెట్ ట్రెండ్‌పై విశ్లేషకులు**

అటు హార్ముజ్‌పై వివాదాలు, ఇటు ముడిచమురు ధరలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపనున్నాయి. అయితే యూఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయాలు, దేశీ కార్పొరేట్ క్యూ4 ఫలితాలకు ఇన్వెస్టర్లు అత్యధిక ప్రాధాన్యత వచ్చే వీలుంది. వెరసి ఈ వారం సైతం తీవ్ర ఆటుపోట్లకు అవకాశమున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. వివరాలు చూద్దాం.. పశ్చిమాసియాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులు దేశీయంగా సెంటిమెంటును ప్రభావితం చేయనున్నాయి. మరోపక్క ఇప్పటికే జోరందుకున్న జనవరి--మార్చి(క్యూ4) ఫలితాల సీజన్ మరింత వేడెక్కనుంది. అంతేకాకుండా ప్రపంచ ఫైనాన్షియల్ మార్కెట్లకు దిక్సూచిగా నిలిచే ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ(ఎఫ్‌వోఎంసీ) పాలసీ సమీక్ష నిర్ణయాలు కీలకంగా నిలవనున్నాయి. వెరసి పలు అంశాలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను నిర్దేశించనున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం(మే 1) స్టాక్, కమోడిటీ, కరెన్సీ మార్కెట్లకు సెలవుకావడంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితంకానుంది.

### ఐఐపీ..

గత వారాంతాన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్, యాక్సిస్ బ్యాంక్, హిందుస్తాన్ జింక్ తదితరాలు క్యూ4 ఫలితాలు ప్రకటించాయి. ఈ బాటలో అల్ట్రాటెక్ సిమెంట్, కోల్ ఇండియా, వరుణ్ బెవరేజెస్, ఏయూ స్మాల్‌బ్యాంక్, ఎస్‌బీఐ కార్డ్స్, అదానీ టోటల్, మారుతీ సుజుకీ, ఎటర్నల్, గార్డెన్‌రీచ్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పవర్, ఇండియన్ బ్యాంక్, వారీ ఎనర్జీస్, ఫెడరల్ బ్యాంక్, హిందుస్తాన్ యూనిలీవర్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్,



బజాజ్ ఫిన్‌సర్వ్, చోళమండలం తదితరాల పనితీరు వెల్లడికానుంది. మార్చి నెలకు రేపు(28న) పారిశ్రామికోత్పత్తి(ఐఐపీ) వివరాలు వెల్లడికానున్నాయి. ఫిబ్రవరిలో ఐఐపీ 5.2 శాతం వృద్ధిని సాధించింది.

### ఇతర అంశాలు

విదేశీ మార్కెట్లో ముడిచమురు ధరలు 100 డాలర్ల ఎగువకు చేరాయి. డాలరుతో మారకంలో రూపాయి 93.5కు బలహీనపడింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దేశీ స్టాక్స్‌లో భారీఎత్తున అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ప్రతికూల అంశాలు ఇన్వెస్టర్లలో ఆందోళనలు పెంచుతున్నట్లు స్టాక్ నిపుణులు తెలియజేశారు. చమురు ధరల కారణంగా ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు పెరగనుంది. దీంతో ఆర్‌బీఐ కఠిన విధానాలకు తెరతీయవలసి ఉంటుందని ఆరి?థకవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియా వివాదాలు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నారు. వెరసి ఈ వారం స్టాక్ మార్కెట్లు ఆటుపోట్ల మధ్య కదలవచ్చని విశ్లేషకులు తెలియజేశారు.

### సాంకేతికంగా చూస్తే

ప్రధానంగా ఐటీ రంగం 10 శాతం పతనంకావడంతో గత వారం మార్కెట్లు క్షీణించాయి. సాంకేతికంగా చూస్తే ఈ వారం నిఫ్టీకి 23,650--23,500 పాయింట్ల వద్ద మద్దతు లభించవచ్చు. ఇక్కడ బలపడితే.. 24,700వరకూ పురోగమించే అవకాశముంది. ఇక సెన్సెక్స్ 76,000--75,600 పాయింట్ల వద్ద సపోర్ట్ తీసుకోవచ్చు. ఇక్కడినుంచి పుంజుకుంటే 77,300ను అధిగమించే వీలుంది. ఆపై 78,000 పాయింట్లను దాటవచ్చు. దిగువస్థాయిల్లో 75,000 వద్ద రికవరీకి వీలుంది.

### చమురు షాక్

గత వారం ముడిచమురు ధరలు 8--10 శాతం ఎగశాయి. దీనికితోడు ఐటీ దిగ్గజాలు నిరుత్సాహపరచడంతో దేశీ స్టాక్ మార్కెట్లు పతన బాటలో సాగాయి. వెరసి గత వారం(20--24) నికరంగా సెన్సెక్స్ 1,829 పాయింట్లు(2.3 శాతం) పతనమైంది. 76,664 వద్ద ముగిసింది. నిఫ్టీ 456 పాయింట్లు(1.9 శాతం) కోల్పోయి 23,898 వద్ద స్థిరపడింది. అయితే బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్స్ స్వల్పంగా 0.6--0.2 శాతం మధ్య నీరసించాయి.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో పార్కిన్సన్‌కు మందు

**జన్యు మార్పిడి చేసిన సూక్ష్మజీవిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త**

**ఎడిన్‌బరో వర్సిటీ శాస్త్రవేత్తల ఆవిష్కరణ**



రోజువారీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన ఔషధాలుగా మార్చటం సాధ్యమేనని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. 'వాడేసిన ప్లాస్టిక్ సీసాలు ఎందుకు పనికొస్తాయి... నేల, నీటిని కలుషితం చేయడానికి తప్ప'అని అనుకుంటూ ఉంటాం. కానీ, అది నిజం కాదు. పాత ప్లాస్టిక్ సీసాలను ఉపయోగించి అద్భుతమైన ఔషధం తయారు చేసే పద్ధతిని కనుగొన్నారు. ఇంగ్లండ్‌కు చెందిన ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వృద్ధుల వ్యాధుల్లో ఒకటైన పార్కిన్సన్‌కు చెక్ చెప్పే అద్భుత ఔషధాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రపంచంలో తొలిసారి తయారు చేశారు. నేచర్ సస్టయినబిలిటీ జర్నల్‌లో ఈ పరిశోధనా వ్యాసం ఇటీవల ప్రచురితమైంది. ప్లాస్టిక్ వ్యర్థాలు కేవలం పర్యావరణ భారం మాత్రమే కాదని, ప్లాస్టిక్ రసాయన నిర్మాణంలో బంధితమైన కార్బన్ అణువులను ఔషధాల తయారీకి వనరుగా వాడుకోవచ్చని పరిశోధకులు నిరూపించారు. జన్యుమారి?పడి చేసిన ఈ--కోలి సూక్ష్మక్రిమి ఈ కార్బన్‌ను మార్చగలదని పరిశోధకులు కనుగొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణంగా సీసాలు, ఆహార ప్యాకేజింగ్‌లో ఉపయోగించే పాలిథిలిన్ టెరెఫ్తాలేట్ (పీఈటీ)తో పార్కిన్సన్ వ్యాధి చికిత్సకు కీలకమైన లెవోడోపా మందును తయారు చేశారు. ప్రస్తుతం లెవోడోపా మందును ఉత్పత్తి చేసే ప్రక్రియ అనేక శిలాజ ఇంధన ఆధారిత రసాయన దశలపై ఆధారపడి ఉంటుంది. అధిక శక్తి వినియోగంతో కూడిన అధిక కార్బన్‌ను విడుదల చేసే ఖరీదైన ప్రక్రియ ఇది. ఈ సంప్రదాయ పద్ధతికి ప్రత్యామ్నాయంగా ప్లాస్టిక్ సీసాలతో మందులు తయారు చేయొచ్చని కనుగొన్నారు. అయితే ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ పరిశోధకులే ప్లాస్టిక్‌తో పారాసెటమాల్ ట్యాబ్లెట్లను తయారు చేసే పద్ధతిని గతంలో కనిపెట్టారు. కేవలం 24 గంటల్లోనే ఒక లీటరు పీఈటీ సీసాలోని 90% వరకు ప్లాస్టిక్‌ను పారాసెటమాల్‌గా మార్చారు. 500 ఎంజీ పారాసెటమాల్ మాత్రలు నాలుగు తయారు చేయటానికి ఇది సరిపోతుంది.

### పార్కిన్సన్ బాధితులు కోటి

వయోవృద్ధులకు వణుకు, కండరాలను బిగుతుగా మార్చేసే సమస్యలను కలిగించే జబ్బే పార్కిన్సన్. ప్రపంచవ్యాప్తంగా కోటిమంది దీని బారిన పడుతున్నారు. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలను నియంత్రిచడానికి లెవోడోపా అత్యంత ప్రభావవంతమైన ఔషధంగా మారింది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ ఈ జబ్బును నయం చేసే ఔషధాల అవసరమూ పెరుగుతోంది. దీంతో లెవోడోపాను ఉత్పత్తి చేయటానికి సుస్థిరమైన మార్గాలను కనుగొనటం అత్యంత ఆవశ్యకమైంది. ప్రయోగశాలలో సాధించిన ఈ అద్భుత ఆవిష్కరణ ఎంత ఉత్తేజకరమైనదైనా, పారిశ్రామిక స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలతో ఔషధాలు ఉత్పత్తి ప్రారంభించే దశకు రావటం రాత్రికి రాత్రే జరగదు. ఇంజనీర్లు తక్కువ ఖర్చుతో కూడిన తయారీ ప్రక్రియలను అభివృద్ధి చేయాలి. అలాగే ఉత్పత్తులు కఠినమైన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నియంత్రణ సంస్థలు సంతృప్తి చెందాలి. ఇందుకు చాలా కాలమే పడుతుంది. పెట్టుబడి భారీగానే అవసరమవుతుంది. శాస్త్రవేత్తలు, పరిశ్రమదారులు, విధాన రూపకర్తల మధ్య సన్నిహిత సమన్వయం అవసరం. ఏదేమైనా ఈ అద్భుత ఆవిష్కరణ సమీప భవిష్యత్‌లోనే ప్లాస్టిక్ వ్యర్థాలను ఔషధాలుగా మార్చే ఉత్పత్తి ప్రారంభ దశకు చేరుతుందని ఆశిద్దాం.

# ఇదీ ఏఐ ప'వార్'!



## యుద్ధ రంగంలోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత ఏఐ ఆధారిత ఆయుధాలకు బిలియన్ల కొద్దీ డాలర్ల వ్యయం

ఉక్రెయిన్ మొదలు పశ్చిమ ఆసియా వరకు జరుగుతున్న యుద్ధాలలో సైన్యాలు కేవలం డేటా విశ్లేషణకే పరిమితం కాకుండా తమ లక్ష్యాలను వేగంగా గుర్తించడానికి, కదన రంగ సమాచారాన్ని విశ్లేషించడానికి, మిషన్ ప్లానింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత ఉపయోగ పడుతోంది. దీనివల్ల కేవలం తెర వెనుక ఉండి సమాచారా న్ని విశ్లేషించే స్థాయి నుండి నేరుగా యుద్ధ రంగంలోకి ఏఐ ప్రవేశించినట్టయింది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డేటా ప్రకారం.. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 9.4% పెరిగి రికార్డు స్థాయిలో 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. సైనిక ఖర్చులో ఇంతటి భారీ పెరుగుదల ఇదే మొదటిసారి. ప్రభుత్వా లు ఏఐ ఆధారిత ఆయుధాలు, సైబర్ వార్‌ఫేర్ సిస ?టమ్స్, శాటిలైట్స్, అటానమస్ డ్రోన్ల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నాయి. 2015 నుండి 2024 మధ్య సైనిక వ్యయం 37% పెరగడం గమనార్హం.

### దేశాల వారీగా సైనిక, ఏఐ వ్యయాలు..

1. అమెరికా: మొత్తం బడ్జెట్ 997 బిలియన్ డాలర్లు (జీడీపీలో 3.40%). 2026 బడ్జెట్‌లో యుద్ధ పరికరాల కొనుగోళ్లు, పరిశోధన కోసం 384 బిలియన్ డాలర్లు కేటాయించారు. అటానమస్, మానవరహిత వ్యవస్థల కోసం ప్రత్యేకంగా 9.8 బిలియన్ డాలర్లు కేటాయించారు.

2. చైనా: మొత్తం బడ్జెట్ 314 బిలియన్ డాలర్లు (జీడీపీలో 1.70%). 2024లో పరిశోధన కోసం చేసిన ఖర్చు 785.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది మొదటిసారి అమెరికా కంటే ఎక్కువ. బైడూ, అలీబాబా వంటి పౌర సంస్థల ఏఐ సాంకేతికతను నేరుగా సైనిక వ్యవస్థల్లోకి అనసంధానిస్తున్నారు. మిలిటరీ గ్రేడ్ ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి కంప్యూట్ క్లస్టర్ల కోసం 70 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నారు.

3. రష్యా: మొత్తం బడ్జెట్: 149 బిలియన్ డాలర్లు (జీడీపీలో 6--7%). ఏఐ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో 10 ఏళ్ల కాలానికి రక్షణ రంగ ఆధునీకరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది.

4. భారత్: మొత్తం బడ్జెట్: 93.5 బిలియన్ డాలర్లు (జీడీపీలో 2.40%). పరిశోధన, అభివృద్ధి కోసం రూ.29,100 కోట్లు కేటాయించారు. డీఆర్‌డీఓ, ఇండియన్ నేవీ కలిసి 'మిషన్ సుదర్శన్ చక్ర'అనే ఏఐ ఆధారిత వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాయి.

### యుద్ధ రంగంలో కృత్రిమ మేధ వినియోగం..

1. ఇజ్రాయెల్--గాజా సంఘర్షణ:

ది గోస్పెల్ (హబ్సొరా): ఇది ఒక ఆటోమేటెడ్ టార్గెట్ సిస్టమ్. మానవ మేధస్సు కంటే 50 రెట్లు వేగంగా భవనాలను, మౌలిక సదుపాయాలను గుర్తించగలదు.

లావెండర్: సోషల్ మీడియా సంబంధాలు, సమాచారం ఆధారంగా తీవ్రవాదులుగా అనుమానిస్తున్న వ్యక్తులను గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు.

వేర్ ఈజ్ డాడీ?: లావెండర్ గుర్తించిన వ్యక్తులు వారి ఇళ్లకు, నిర్దేశిత ప్రాంతానికి చేరుకున్నప్పుడు సైనిక అధికారులకు సమాచారం ఇచ్చే ట్రాకింగ్ సాధనం.

స్మార్ట్ షూటర్స్: డ్రోన్లను అడ్డుకోవడంలో సహాయపడే ఏఐ ఆధారిత గన్--సైట్స్.

2. ఉక్రెయిన్--రష్యా యుద్ధం:

అటానమస్ డ్రోన్లు: రష్యన్ జీపీఎస్ జామింగ్‌ను అధిగమించి లక్ష్యాలను గుర్తించి దాడి చేయడానికి వీటిని వాడుతున్నారు.

మానవరహిత భూ వాహనాలు: సామాగ్రి సరఫరా, సైనికుల తరలింపు, ప్రత్యక్ష యుద్ధం కోసం ఆయుధాలు కలిగిన రోబోలను రంగంలోకి దించారు.

డెల్టా సిస్టమ్: ఇది ఉక్రెయిన్ ప్రధాన యుద్ధరంగ కంప్యూటర్ వ్యవస్థ. ఉపగ్రహాలు, డ్రోన్లు, క్షేత్రస్థాయి నివేదికల నుండి వచ్చే భారీ డేటాను విశ్లేషించి అధికారులకు రియల్ టైమ్ లక్ష్యాల జాబితాను అందిస్తుంది.

3. వెనిజులా

నికోలస్ మదురోను పట్టుకోవడానికి కారకాస్‌లో జరిగిన దాడులను సమన్వయం చేయడానికి ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐని (పలాంటిర్ ఐటీ కంపెనీ ద్వారా) యూఎస్ మిలిటరీ ఉపయోగించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# ఒంటరి.. డిజిటల్ దరి



## ఆత్మీయ స్పర్శ కోసం ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ యాప్స్ వాడకం

## డిజిటల్ స్నేహితులతోగంటల తరబడి ముచ్చట్లు పెడుతున్న కోట్లాది మంది

## సాధారణ చాట్‌బాట్స్‌తో పోలిస్తే ఇవి ఎంతో భిన్నం

## అవతలి వ్యక్తుల భావోద్వేగాలనుఅర్థం చేసుకొని స్పందించే లక్షణం వాటి సొంతం

పట్టణీకరణ,పనిఒత్తిడి, మారుతున్న సామాజిక సంబంధాలు.. కారణం ఏదైనా నేటి డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేవలం పనిముట్టుగా మాత్రమే కాకుండా మనుషులకు ఒక 'డిజిటల్ తోడు'గా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో కోట్లాది మంది వినియోగదారులు ఏఐ కంపానియన్ యాప్స్ వైపు మొగ్గ చూపుతున్నారు. ముఖ్యంగా 18--30 ఏళ్ల వయసు వారు ఈ యాప్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. ఈ యాప్స్ మనుషులతో స్నేహితుల్లా లేదా ఒక తోడులా సంభాషిస్తున్నాయి. సాధారణ చాట్‌బాట్స్ కంటే ఇవి భిన్నమైనవి. వినియోగదారుల భావోద్వేగాలను అర్థం చేసుకొని వారికి తగినట్లుగా స్పందిస్తాయి.

### ఐటీ ఉద్యోగుల వాడకమే అధికం..

వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా కేవలం కాలక్షేపం కోసం 'డిజిటల్ స్నేహితుల'తో యూజర్లు గంటల తరబడి గడుపుతున్నారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లోని యువత, ఐటీ ఉద్యోగులు వాటిని అధికంగా ఉపయోగిస్తున్నారు. వాటి వాడకం వల్ల వినియోగదారుల్లో 30% నుంచి 50% వరకు సానుకూల మార్పు కనిపిస్తోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మంది ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగిస్తున్నట్లు అంచనా. యూజర్లపరంగా అమెరికా అగ్రస్థానంలో ఉంది.

### ఇదీ మార్కెట్..

నాస్కామ్ లెక్కల ప్రకారం 2024లోప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ మార్కెట్ విలువ 28 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 30.8% వార్షిక వృద్ధిరేటుతో 2030 నాటికి 140.8 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. గ్రాండ్ వ్యూ రీసెర్చ్ ప్రకారం 2024లోభారత్‌లో ఏఐ కంపానియన్ మార్కెట్ ఒక బిలియన్ డాలర్లుగా ఉంది. 40.4% వార్షిక వృద్ధితో 2030 నాటికి 7.9 బిలియన్ డాలర్లనుతాకుతుందని అంచనా.

### రోజుకు 45 నిమిషాలు..

' భారత్‌లో ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగం ప్రపంచ సగటు కంటే 40% వేగంగా పెరుగుతోంది.

' సగటున ఒక్కో వినియోగదారు రోజుకు45 నిమిషాల సమయాన్ని వెచ్చిస్తున్నారు.

' వినోదం కోసమే కాకుండా ఒత్తిడి తగ్గించుకోవడానికి వాటిని ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు.

ఆధారం: నాస్కామ్, సెన్సార్ టవర్, టెక్నావియో, గ్రాండ్ వ్యూ రీసెర్చ్

### ప్రయోజనాలు ఇవీ..

' సామాజికంగా ఒంటరినని బాధపడే వారికి ఈ యాప్స్ 24/7 అందుబాటులో ఉండే స్నేహితుడిలా తోడుంటాయి.

' కొన్ని యాప్స్ ఒత్తిడి,ఆందోళన, కుంగుబాటుతగ్గించడానికి 'కాగ్నిటివ్‌బిహేవియరల్ థెరపీ' పద్ధతులను వాడుతూసహాయపడతాయి.

' మనుషులతో మాట్లాడితే వారు మనల్ని జడ్జ్ చేస్తారనే భయం ఉంటుంది. కానీ ఏఐతో ఎలాంటి సంకోచం లేకుండా మనసులోని మాటలు పంచుకోవచ్చు.

నష్టాలూ ఉన్నాయి

' మన వ్యక్తిగత విషయాలను పంచుకోవడం వల్ల డేటా హ్యాక్ అయ్యే లేదా ప్రకటనల కోసం అమ్ముడయ్యే ప్రమాదం ఉంది.

' మనుషుల కంటే ఏఐతోనే ఎక్కువ సమయం గడపడం వల్ల నిజజీవితంలో సామాజిక నైపుణ్యాలు తగ్గిపోయి, మనుషులతో మాట్లాడటం కష్టంగా మారవచ్చు.

' మనుషులు ఏఐ స్నేహితులకు బానిసలుగా మారే ప్రమాదం.

' ఏఐ ఇచ్చే సలహాలు వాస్తవ విరుద్ధంగా, ప్రమాదకరంగా ఉండే అవకాశం.

# డీప్‌గా మౌనం..!

## పురుషుల కంటే మహిళలకే డీప్‌ఫేక్ ముప్పు

## 62% సంఘటనల్లో మౌనంగా బాధితులు

## ఫిర్యాదుల్లో బెంగళూరు, హైదరాబాద్ టాప్

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఓ ప్రముఖ నటికి సంబంధించిన మార్ఫింగ్ వీడియో 2023లో దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఆమె ముఖాన్ని వేరొక మహిళ శరీరానికి అంటించిన ఆ క్లిప్ భారతీయులకు ఒక చేదు నిజాన్ని చెప్పకనే చెప్పింది. అదేమిటంటే మహిళలకు వ్యతిరేకంగా అత్యంత శక్తివంతమైన ఆయుధాలలో ఒకటిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవతరించడమే. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ చర్యలు తీసుకునేలోపే ఆ వీడియో 80 లక్షలకుపైగా వ్యూస్‌ను పొందింది. ఈ రెండేళ్లలో ఇటువంటి డీప్‌ఫేక్ కంటెంట్ విస్తృతమైంది. ప్రపంచవ్యాప్తంగా డీప్‌ఫేక్ బాధితుల్లో అత్యధికులు మహిళలే ఉన్నారు. ఏఐ సేఫ్టీ సంస్థ 'పై ల్యాబ్స్'నివేదిక ప్రకారం.. అంతర్జాతీయంగా డీప్‌ఫేక్ బాధితుల్లో 93% మంది మహిళలే. ఇటీవలి కాలంలో మహిళలను లక్ష్యంగా చేసుకుని సృష్టించిన అనధికారిక కృత్రిమ కంటెంట్ ఏకంగా 900% పెరిగింది. భారత్‌లో మహిళలు బాధితులుగా నమోదైన సైబర్ నేరాల ఫిర్యాదులు 2024లో సుమారు 50వేలు ఉండగా.. 2025 నాటికి 80 వేలకు చేరుకున్నాయి. ఫొటోల మార్ఫింగ్, అసభ్యకరమైన డీప్‌ఫేక్ వీడియోలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇంటర్నెట్‌లో కనిపిస్తున్న కంటెంట్‌లో డీప్‌ఫేక్ పోర్నోగ్రఫీ అత్యధికంగా ఉంటోంది. వాస్తవ వ్యక్తుల పోలికలు లేకుండా పూర్తిగా కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన మహిళా రూపాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి.



### మౌనంగా బాధితులు..

మహిళలకు సంబంధించిన 62% డీప్‌ఫేక్ వేధింపుల ఘటనలు అసలు బయటకే రావడం లేదు. సామాజిక వివక్ష, అవమానం జరుగుతుందనే భయంతో బాధితులు మౌనంగా ఉంటున్నారు. ఆన్‌లైన్ వేధింపులను ఎదుర్కొంటున్న భారతీయ మహిళల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. చాలామంది ఎదురుదాడి చేయడానికి బదులుగా నిశ్శబ్దంగా తమ డిజిటల్ ఉనికిని (సామాజిక మాధ్యమాల వినియోగాన్ని) తగ్గించుకుంటున్నారు. 33% మందికి తమను రక్షించడానికి ఉన్న చట్టాల గురించి కనీస అవగాహన కూడా లేదు.

### పరిశ్రమలా విస్తరించాయి..

డీప్‌ఫేక్ వీడియోలతో వేధింపులు కేవలం సెలబ్రిటీలకే పరిమితం కాలేదు. విస్తృతంగా ప్రచారంలోకి వచి?చన ఒక కేసులో.. మాజీ భాగస్వామి ఒకరు ఏఐ టూల్స్‌ను ఉపయోగించి ఒక మహిళ చిత్రంతో అసభ్యకరమైన ఇన్‌స్టాగామ్ ప్రొఫైల్‌ను సృష్టించాడు. ఈ విషయాన్ని గుర్తించేలోపే 1.4 మిలియన్ల ఫాలోవర్లను ఆ ప్రొఫైల్ సంపాదించింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఐదువేల కంటే ఎక్కువ ఫేస్--స్వాప్ టూల్స్, 1,000 వాయిస్--క్లోనింగ్ అప్లికేషన్స్ ద్వారా ఈ వేధింపులు ఒక పరిశ్రమలా విస్తరించాయి. సాధారణ మహిళలు కూడా సెలబ్రిటీలకు సమానంగా ప్రమాదంలో ఉన్నారు. డీప్‌ఫేక్‌లను అరికట్టుడం అనేది ఒక పెద్ద సవాలుగా మిగిలిపోయింది. జెనరేటివ్ ఏఐ టూల్స్ అందరికీ అందుబాటులో ఉండటం, దుర్?వినియోగం చేసే వారి సంఖ్య పెరుగుతుండటమే దీనికి కారణం. వీటిని గుర్తించే సాంకేతికతలు అందరికీ సమానంగా అందుబాటులో లేవు.

# పేద మహిళలకు క్లైమేట్ బీమా

## వడగాడ్పులు, భారీ వర్షాల్లోపేద మహిళలు పనులు కోల్పోతే బీమా చెల్లింపులు

## ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ ఇన్సూరెన్స్' అమలు



అసంఘటిత రంగాల్లో ఉపాధి పొందే పేద మహిళలు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆదాయపరంగా, ఆరోగ్యపరంగా అభద్రతకు గురవుతున్నారు. తీవ్ర వడగాడ్పులు, భారీ వర్షాలు, తీవ్ర చలిగాలులు వీచే రోజుల్లో పనులకు వెళ్లలేకపోతే ఆదాయం ఉండదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పొట్ట తిప్పలకు పనులకు వెళ్లక తప్పని పరిస్థితుల్లో అనారోగ్యాల పాలవుతున్నారు. వీరికి ఆదాయ, ఆరోగ్య భద్రతను కల్పించడానికి కొన్ని రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్'ను అమలు చేస్తున్నారు.

### పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్ అంటే..

ఈ పని బీమా పాలసీ తీసుకున్న వారికి మాత్రం.. వేడి, చలి, వాన ఒక పరిమితికి మించితే చాలు వీరు పనికి వెళ్లకుండా ఇంటి పట్టునే భద్రంగా ఉంటూ బీమా పరిహారం పొందొచ్చు. వాతావరణం మామూలుగా ఉంటేనే పేద మహిళలకు రోజువారీ పనులు సజావుగా దొరుకుతాయి. వాతావారణంలో ఏ మాత్రం తేడా వచ్చినా వారికి పని ఉండదు. పట్ట ణ / గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్లు/ నెత్తిమీద బుట్టలు పెట్టుకొని సరుకులు అమ్ముకునే వారు, చిరు వ్యాపార సంస్థల్లో పనిచేసే వారు, చిన్నాచితకా కూలి పనులు, వ్యవసాయ మహిళా కార్మికులకు రెక్కాడితే గాని డొక్కాడదు. ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ పని మానితే ఆదాయం పోతుందన్న బెంగతో పనులు కొనసాగిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ ఉంటారు. ఇటువంటి వారికి ఆదాయ భరోసా ఇవ్వటానికి ప్రారంభమైనదే పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్.

### అనేక రాష్ట్రాల్లో అమలు

పారామెట్రిక్ క్లైమేట్ ఇనరీ?స్యరెన్స్‌ను తొలుత అమలు చేసిన రాష్ట్రం నాగాలాండ్. కేరళలో పాల సహకార మార్కెటింగ్ సమాఖ్య 1,500 ఎంఎంకి మించి అధిక వర్షపాతం వల్ల పనిదినాలు కోల్పోయే వారికి బీమా అమలు చేస్తోంది. గుజరాత్‌లో ఈ బీమా పథకాన్ని నేషనల్ ఇనరీ?స్యరెన్స్ వైమో సేవ కోఆపరేటివ్ లిమిటెడ్ అనే సహకార బీమా సంస్థ అమలు చేస్తోంది. ఆహ్మదాబాద్, పరిసర జిల్లాల్లో 2023 ఏప్రిల్‌లో వైమో సేవ సంస్థ ఈ బీమాను తొలుత అమలు ప్రారంభించింది. 2024 నాటికి గుజరాత్, మహారాష్ట్ర, రాజస్తాన్ లలోని 22 జిల్లాల్లో 50 వేల మంది 18--70 ఏళ్ల మధ్య వయసు మహిళలకు ఈ బీమా కల్పించారు.

' వడగాడ్పుల బీమా ప్రీమియంగా ప్రతి మహిళ రూ.350 ప్రీమియం చెల్లించాలి. 43.2 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రత ఎన్ని రోజులు పెరిగితే అన్ని రోజులకు ఒకరికి రోజుకు రూ.400 చొప్పున (అత్యధికంగా రూ. 3 వేలు) పరిహారంగా చెల్లిస్తున్నారు.

' 45.28 అంగుళాలకు మించి వర్షపాతం వల్ల పనులు కోల్పోయినా పరిహారం ఇచ్చే బీమాను కూడా అమలు చేస్తున్నారు. ప్రీమియం రూ.425. అత్యధికంగా రూ. 7 వేల వరకు పరిహారం చెల్లిస్తున్నారు.

' ఉష్ణోగ్రత, వర్షపాతం పెరుగుతున్న కొద్దీ పరిహారం తదనుగుణంగా పెరుగుతుంది.

### పారామెట్రిక్ బీమా అవసరం ఏమిటి?

' 2023లో కనీవిని ఎరుగనంతగా ఉష్ణోగ్రతలు పెరిగిన విషయం గుర్తుంది కదా. దాదాపు వంద రోజుల పాటు ఒక మోస్తరు వడగాడ్పులు వీచాయి. ఆరుబయట పనులు, శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేయటం ప్రమాదకరంగా మారింది. 2024, 2025లలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

' ఆ ఏడాది అతి ఉష్ణం వల్ల మన దేశం 18,100 కోట్ల పని గంటలు కోల్పోయింది. తద్వారా రూ. 13 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని లాన్సెట్ అంచనా వేసింది.

' మహిళలు ఎక్కువ క్లైమేట్ రిస్క్‌కు గురవుతుంటారు. గర్భస్రావాలు లేదా నెలలు నిండకుండానే ప్రసవించటం వంటి ఉపద్రవాలను ఎదుర్కొంటూ ఉంటారు.

' మన దేశంలో ఆదాయం కోసం పనిచేసే మహిళల్లో 92% మంది చిన్నా చితకా రోజువారీ పనులు చేసుకొని పొట్టపోసుకునేవారే.

' ప్రతికూల వాతావరణం వల్ల మహిళల సారథ్యంలోని కుటుంబాలు ఎక్కువగా ఆదాయాన్ని కోల్పోతున్నాయని ప్రపంచవ్యాప్త అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక పరిమితికి మించి 1 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే మహిళ సారథ్యంలోని కుటుంబానికి 34% ఆదాయం తగ్గిపోతోందని ఐరాస ఆహార--వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ--2024) అంచనా.

' ఎండాకాలంలో 97% మంది అసంఘటిత రంగ మహిళా కార్మికుల ఆదాయం తగ్గిపోతోంది. వేడి వల్ల పని సామర్థ్యం తగ్గిపోవటంతో 20--25% రోజువారీ ఆదాయం తగ్గిపోతోందని సర్వే నివేదికలు చెబుతున్నాయి.

# రస్ లఫాన్.. ఇండియాకు కీలకం



## 45 శాతం ద్రవరూప సహజవాయువు దిగుమతి ఇక్కడి నుంచే

ఖతర్ పాలకుల దార్శనికతకు ప్రత్యక్ష రూపమే రస్ లఫాన్ సహజవాయు క్షేత్రం. వేల కోట్ల రూపాయల పెట్టుబడితో అత్యంత అధునాతన సాంకేతికతతో సృష్టించిన అతిపెద్ద సహజవాయు ప్రాసెసింగ్ కర్మాగారంగా 'రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీ' ప్రఖ్యాతిగాంచింది. ఖతార్, ఇరాన్ మధ్యలోని పర్షియన్ గల్ఫ్ సముద్రగర్భంలో సహజవాయు నిక్షేపాలను కనుగొనేందుకు 1996లో రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీని నిర్మించారు. వీళ్ల ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. 1970 దశకంలో అపార సహజవాయు నిక్షేపాలను ఇక్కడి సముద్రగర్భంలో కనుగొన్నారు. ఇరాన్‌తో కలిసి గ్యాస్‌క్షేత్రాన్ని అభివృద్ధిచేసి ఖతర్ తన వాటాగా నార్త్ ఫీల్డ్‌ను తీసుకుంది. దీనినే నార్త్ డోమ్ అని కూడా పిలుస్తారు. ప్రపంచ 20 శాతం ద్రవరూప సహజవాయు అవసరాలను రస్ లఫాన్ క్షేత్రమే తీరుస్తోంది. తమ ఆధీనంలోని 900 ట్రిలియన్ల ఘనపు చదరపు అడుగుల (టీసీఎస్ఎఫ్) మేర సహజవాయువును రస్ లఫాన్ కాంప్లెక్స్ ద్వారా ఖతార్ ప్రాసెస్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇక్కడే భారీ నౌకలను నిలిపేందుకు వీలుగా ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ నౌకాశ్రయాన్ని నిర్మించారు. దీంతో సీఎన్‌జీ కంటైనర్ షిప్‌లు నేరుగా ప్రాసెసింగ్ ప్లాంట్ల దాకా వచ్చి సరుకు నింపుకుని పయనమవుతాయి. ఇక్కడి నుంచి డజన్లకొద్దీ దేశాలకు ఎల్ఎన్‌జీ ఎగుమతి అవుతోంది. ఖతర్‌కు కాసుల వర్షం కురిపిస్తున్న ఈ నేచరల్ గ్యాస్ ఫీల్డ్ ప్రత్యక్షంగా భారత ద్రవరూప సహజవాయువు అవసరాలను తీరుస్తోంది. దోహా నగరానికి 80 కిలోమీటర్ల దూరంలోని ఈ పారిశ్రామిక నగరమే భారత 45 శాతం లిక్విడ్ నేచరల్ గ్యాస్ అవసరాలను తీరుస్తోంది. ఖతర్ ఆర్థికవ్యవస్థ పునాదులను పెకళించేందుకు ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలు పరోక్షంగా భారత్‌కు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.

### ఎరువులు, సీఎన్‌జీ, పీఎన్‌జీ అంతా ఇక్కడే..

భారత్‌లో దాదాపు 45 శాతం ఎరువుల తయారీ, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అవసరాలు తీరాలంటే రస్ లఫాన్ క్షేత్రం నుంచి ద్రవరూప సహజవాయువు రావాల్సిందే. భారత్‌లో 34 శాతం ఎరువుల తయారీతోపాటు వాహనాల్లో సీఎన్‌జీకి, గృహావసరాలు తీర్చే పీఎన్‌జీకి రస్ లఫాన్ నుంచి దిగుమతి చేసుకునే ద్రవరూప సహజవాయవునే ఉపయోగిస్తున్నారు. పరిశ్రమల్లో పెట్రోరసాయనాల తయారీకి సైతం ఇదే ఎల్ఎన్‌జీ అవసరం. కొంతమేర భారత విద్యుత్ అవసరాలనూ ఇదే గ్యాస్ తీరుస్తోంది. అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి పోలిస్తే భారత్ రస్ లఫాన్ క్షేత్రం నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతి చేసుకోవడమే అత్యంత చవకైన వ్యవహారం. అందుకే భారత్ దీనిపైనే అధికంగా ఆధారపడుతోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .